TIMES OF VARTHA (24-07-24)GM_times of varha main (13-2).qxd 7/24/2024 6:28 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 24 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 01 | పేజీలు 11 | వెల : 6/-




# 48,20,512 కోట్లతో పద్దు

## లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్.. వరుసగా 7సార్లు బడ్జెట్ పెట్టిన ఫైనాన్స్ మినిస్టర్ రికార్డు

# తెలంగాణకు మొండిచెయ్యి!


### ధరలు తగ్గేవి

- బంగారం, వెండి, ప్లాటినం, పల్లాడియం, ఓస్మియం, రుతీనియం, ఇరీడియం కాయిన్లు, కాపర్.
- క్వార్ట్జ్, లిథియం కార్బోనేట్, లిథియం ఆక్సైడ్, లిథియం హైడ్రాక్సైడ్, నైట్రేట్స్ పొటాషియం, ఫెర్రో నికెల్, బ్లిస్టర్ కాపర్
- కేన్సర్ ఔషధాలు (ట్రస్టుజుమాబ్ డెరుక్స్‌టెకాన్, ఓసిమెర్టినిబ్, దుర్వాలుమాబ్)
- మెడికల్ ఎక్స్‌రే మెషీన్లలో వినియోగించే ట్యూబ్‌లు, ఫ్లాట్ ప్యానెల్ డిటెక్టర్లు
- మొబైల్ ఫోన్లు, చార్జర్లు, మొబైల్ ఫోన్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ అసెంబ్లీ (పీసీబీఏ)
- సోలార్ సెల్స్, ప్యానెల్స్ ఎక్విప్‌మెంట్
- చేపలు, రొయ్యల మేత
- తోలు ఉత్పత్తులు, పాదరక్షలు
- టెక్స్‌టైల్స్

### ధరలు పెరిగేవి

- అమ్మోనియం నైట్రేట్, పీవీసీ ఫ్లెక్స్ బ్యానర్లు/ పీవీసీ ఫ్లెక్స్ షీట్లు
- గార్డెన్‌లో వినియోగించే గొడుగులు
- సోలార్స్ గ్లాస్
- దిగుమతి చేసుకునే టెలికం పరికరాలు
- ల్యాబొరేటరీ కెమికల్స్, బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్

| | |
|---|---|
| రెవెన్యూ వసూళ్లు | 31,29,200 |
| రెవెన్యూ వ్యయం | 37,09,401 |
| మూలధన వసూళ్లు | 16,91,312 |
| మూలధన వ్యయం | 11,11,111 |




- ఉద్యోగాల సృష్టి.. వ్యవసాయ పుష్టికి ప్రాధాన్యం
- మధ్యతరగతి, వేతన జీవులకు ఊరట
- పట్టణ, గ్రామీణ పేదల సొంతింటి కలకు చేయూత
- మహిళల పేరిట ఆస్తులు కొనుగోలుకు ఊతం
- ముద్ర రుణాలు పెంపు కొత్తగా భూ ఆధార్.. రికార్డుల డిజిటలైజేషన్
- రూ.3లక్షల వరకు జీరో ట్యాక్స్
- స్థిరాస్తి అమ్మకందారులకు షాక్.. లాభాలపై 12.5శాతం పన్ను

**న్యూఢిల్లీ :** కొత్త మిత్రపక్ష ధర్మంగా మంగళవారం 202425 కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభకు సమర్పించారు. ఇందులో మధ్యతరగతి ప్రజలకు, వేతన జీవులకు పన్ను రాయితీలు కల్పించారు. దేశంలోని యువతను దృష్టిలో పెట్టుకుని రూ 2 లక్షల కోట్ల కేటాయింపులతో ఉద్యోగ పథకాన్ని ప్రకటించారు. వచ్చే ఐదేళ్ల కాలంలో ఉద్యోగాల సృష్టికి ఈ ధనం వినియోగించుకునేలా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయి. ఈసారి బడ్జెట్‌లో కొట్టొచ్చిన కీలక విషయం మోడీ 3.0 ప్రభుత్వం నిలబడటానికి ఆధారం అయిన రెండు నూతన భాగస్వామ్య పక్షాలను ప్రసన్నం చేసుకోవడం. ఇందులో భాగంగానే టిడిపి అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, జెడియు నాయకత్వపు బీహార్‌కు ఎక్కువ కేటాయింపులు కల్పించారు. ఇందులో అగ్రవాటా చంద్రబాబునాయుడు సారధ్యపు ఎపికే దక్కింది. ఇక ఇటీవలి కాలంలో ప్రత్యేక హెూదా కల్పించాలనే వాదన బలీయరీతిలో విన్పిస్తున్నందున నితీష్ కుమార్ సారధ్యపు జెడియు చేజారిపోకుండా చూసుకునేందుకు బీహార్‌కు కూడా పెద్ద పీట వేశారు. ఈ క్రమంలో పలు ఇతర రాష్ట్రాలు ప్రత్యేకించి కేటాయింపులు అత్యవసరం అయిన ప్రతిపక్షపాలిత రాష్ట్రాలపై నిర్మల బడ్జెట్‌లో శీతకన్ను వేశారనే విమర్శలు రగులుకున్నాయి. దేశంలో సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల తరువాత తగ్గిన మెజార్టీతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వపు తొలి పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే. ఇక వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అరుదైన రికార్డును కూడా సంతరించుకున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌లో ఈ ఏడాది కొన్ని రాష్ట్రాలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు స్పష్టం అయింది.

### గ్రామీణ భారత అసంతృప్తిని చల్లార్చే పద్దులు

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధిక పెద్ద పీట వేసే యత్నం జరిగింది. లోక్‌సభ ఎన్నికలలో మెజార్టీ క్షీణతకు కారణం గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న నిరుత్సాహం, అక్కడి నిరుద్యోగం, ఉపాధి లేమి అనేది స్పష్టం అయింది. దీనిని దృష్టిలో పెట్టుకునే ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి గ్రామీణాభివృద్ధికి బడ్జెట్‌లో రూ 2.66 లక్షల కోట్ల కేటాయింపులు జరిపారు.

### స్టార్టప్‌లపై భారం తగ్గించే చర్యలు

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో మోడీ సర్కారు నినాదం స్టార్టప్ ఇండియా లేదా మేకిన్ ఇండియాను బలోపేతం చేసే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందులో భాగంగా స్టార్టప్‌ల అన్ని స్థాయిల పెట్టుబడులపై యాంగెల్ టాక్స్‌ను రద్దు చేశారు. మొబైల్ ఫోన్లు, బంగారంపై కస్టమ్స్ సుంకం తగ్గించారు. క్యాపిటల్ గెయిన్స్ టాక్స్(సిజిటి)ని సరళీకృతం చేశారు. ఫ్యూచర్స్, సెక్యూరిటీస్ ఆప్షన్స్‌పై సెక్యూరిటీలావాదేవీల పన్ను (ఎస్‌టిటి)ని పెంచారు. ఇది స్టాక్‌మార్కెట్ల బలోపేత చర్యగా తేల్చారు.

### 4.1 కోట్ల యువతకు పలు అవకాశాలు

తమ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఉద్యోగాల కల్పనకు రూ రెండు లక్షల కోట్ల కేటాయింపులు జరిపింది. దీనికి తోడుగా దేశంలోని 4.1 కోట్ల మందికి నైపుణ్య, ఇతరత్రా అవకాశాలను కల్పించేందుకు రంగంసిద్ధం చేసిందని వివరించారు.

### బీహార్‌కు రూ 60,000 కోట్ల పెట్టుబడులు

ఈసారి బడ్జెట్‌లో బీహార్‌కు కేంద్రం అన్ని విధాలుగా మద్దతును ప్రకటించేవిధంగా ఆ రాష్ట్రానికి రూ 60,000 కోట్ల స్థాయిలో వ్యయ పద్దులకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా కేంద్రానికి అత్యంత కీలకమైన బీహార్‌లో ఎక్స్‌ప్రెస్‌వేలు, విద్యుత్ కర్మాగారాలు, వారసత్వ కట్టడాలు , కొత్త ఎయిర్‌పోర్టుల వంటి పలు మౌలిక సాధనాసంపత్తి ప్రక్రియలకు ఈ మొత్తాన్ని వెచ్చించడం జరుగుతుంది. బీహార్‌కు ఆర్థిక ప్యాకెజ్, ప్రత్యేక హెూదా కావలని జెడియు కోరుతోంది. పెట్టుబడుల కల్పనకు కేటాయింపులు సరిపోతాయని, సబ్సిడీలు, నగదు అవసరం లేదని కూడా బీహార్ పేర్కొంటోంది.

### ఎపి అమరావతికి రూ 15,000 కోట్లు

కేంద్రంలోని ఎన్‌డిఎలో కీలక భాగస్వామ్యం అయిన టిడిపి ప్రసన్నానికి వీలుగా ఆ రాష్ట్రానికి రూ 15, 000 కోట్లను కేటాయించారు. ఇది పలు బహుళస్థాయి సంస్థల నుంచి ఆర్థిక సాయంగా ఉంటుంది. రాష్ట్రానికి నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరం అయిన మేర మరింతగా సాయానికి కూడా వెనుకాడేది లేదని బడ్జెట్‌లో తెలిపారు.

### వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ 1.52 లక్షల కోట్లు

ఈ ఏడాది ఎప్రిల్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకూ అమలులో ఉండే ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగం, అనుబంధ రంగాలకు రూ 1.52 లక్షల కోట్లు కేటాయించింది. పలు ప్రాంతాలలో రైతాంగం మోడీ ప్రభుత్వం పట్ల శ్రద్ధ వహించే దిశలో ఈ కేటాయింపులకు దిగింది.

### 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి రూ 1.52 లక్షల కోట్లు

పట్టణ , గ్రామీణ ప్రాంతాలలో 3 కోట్ల నివాసయోగ్య గృహ సముదాయాల నిర్మాణానికి రూ 1.52 లక్షల కోట్లు కేటాయించారు. దీని వల్ల ఇళ్లు లేని పేదలకు మేలు

మిగతా 11లో..

TIMES OF VARTHA (24-07-24)GM_times of varha main (13-2).qxd 7/24/2024 6:28 AM Page 2



## తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో ఏ మాత్రం నిధులు కేటాయించకపోవడం రాష్ట్రం పట్ల బీజేపీ ప్రభుత్వానికి ఉన్న సౌతి తల్లి ప్రేమను తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. నిజామాబాద్ జిల్లా ఏర్పాటుకు తగినన్ని నిధులను కేటాయించ కుండా బోధన్ - బీదర్ రైల్వే లైన్ ఏర్పాట్లు ఒక్క అడుగు ముందు వేయకుండా నిధులను కేటాయించకపోవడంతో, పాటు మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడంలో, జక్రాన్ పల్లి లో ఏర్పాటు చేస్తామన్న విమానాశ్రయానికి నిధులను కేటాయించకుండా జిల్లా ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేశారని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు జిల్లా ప్రజలకు ఏమాత్రం వృత్తి పరచలేదని, ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన బిజెపి ఎంపీలు ఈ బడ్జెట్ పట్ల నోరు మెదపకపోవడం సరైంది కాదని ఆయన విమర్శించారు.

## సాంఘిక సంక్షేమ కళాశాల ప్రిన్సిపల్ పి.గోదావరి



టైమ్స్ ఆఫ్ వార్త మెండోరా

పోచంపాడు సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గా పి గోదావరి పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గతంలో పనిచేసిన సుదర్శన్ సాంఘిక సంక్షేమ బాలుర కళాశాలకు ఆర్మూర్ బదిలీ చేయడం జరిగింది

## కిష్టాపూర్‌లో భగవద్గీత పుస్తకాల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ప్రజలకు ఇంటిం టా తిరుగుతూ భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భగవద్గీత పఠనం చేయడం వల్ల ఎంతోప్రయోజనంచేకూరుతుందని, మనిషి సత్ప్రవర్తన, సన్మార్గంలో నడిచేందుకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంగం శివ పంతులు, ముంబై రాము, దినేష్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని భాగ్యలక్ష్మి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలములోని బీర్కూర్, భైరాపూర్ క్లస్టర్ లోని సంబాపూర్ గ్రామాలను మంగళవారం కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని జే. భాగ్య లక్ష్మి రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో, స్థానిక వ్యవసాయ మండల అధికారితో కలిసి మండల ప్రధాన, గ్రామ సీనియర్ వ్యవసాయ విస్తరణ అధికారి, స్థానిక రైతులతో కలిసి ప్రస్తుతం సాగు చేస్తున్న వరి పంటలో ఏమైనా చీడపీడల ఉధృతి ఉందా లేదా సాగు చేసిన వివరాల నమోదు ప్రక్రియ ఎలా చేస్తున్నారో అడిగితెలుసుకున్నారు.సాంబాపూర్ గ్రామములో ఏఈఓ కావ్యశ్రీ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వీరివెంట రైతుల అరిగే పోశెట్టి, నల్లడ్ల క్రిష్ణ, గంగులు పటేల్, శ్రీనివాస రావు, ఉన్నారు.

## మహారాష్ట్రలో పేకాట అడిపిస్తున్న తెలంగాణ వాసులు

### పేకాట ఏజిగి బ్రిడ్జి కింద కోట్ల కాసులు కవరింగ్ కోసం

### 20మంది సేవకులు సకల సౌకర్యాలతో పేకాట

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బీలోలి తాలూకా గా గుర్తింపు పొందిన ఏజిగి గ్రామ సరిహద్దు ప్రాంతంలో కొందరు నిజామాబాదు జిల్లా కు చెందిన జూదాం నిర్వాహకులు అక్కడికి వెళ్లి పేకాట నిర్వహిస్తున్నారు. తెలంగాణ కు చెందిన కొందరు వ్యక్తులను అక్కడికి తీసుకెళ్లి వాళ్లకు జీతాలు ఇస్తూ కవరింగ్ కోసం ఉంచుతున్నారు. అసలు మహారాష్ట్ర లో ఇంత దర్జాగా పేకాట నడుస్తున్న పోలీస్ శాఖ అధికారులు మౌనం పాటించడం స్థానిక ప్రజలను ఆశ్చర్య పరుస్తుంది. క్లబ్ ఏర్పాటు చేసి రోడ్డు పక్కన్న కొనసాగుతున్న అధికారుల చర్యలు శూన్యం. సబ్ పైసే కా కమల్ హై అంటున్నారు. స్థానిక ప్రజలు డబ్బులు పెడితే ఎంత పెద్ద తప్పు అయిన దర్జగా చేయచ్చని విలుస్తున్న సందేశం సమాజానికి. బోధన్ కు చెందిన కొందరు వ్యక్తులు, సాలూర గ్రామానికి చెందిన వ్యక్తులు, నిజామాబాదు కు సైతం అక్కడికి వెళ్లి పార్టనర్ లు గా ఏర్పడి బ్రతుకులు నాశనం చేసే ఆటను కొనసాగిస్తున్న సరిహద్దు లో ఆటంకాలు లేవని గమనించి ఎక్కువ మొతదులో మామ్ములు ఇస్తూ పేకాట నిర్వహిస్తునరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు

# సిరికొండలో కలెక్టర్ విస్తృత తనిఖీలు

### పాఠశాలలు, పీ.హెచ్.సీ పనితీరు పరిశీలన

### తుది దశలో ఉన్న పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలి

### పనులు పూర్తయిన వాటికి తక్షణమే ఎం. బీ రికార్డు చేయాలని ఆదేశం

### గణిత శాస్త్రానికి మించిన సులభమైన సబ్జెక్టు మరొకటి లేదు

### గణిత సబ్జెక్టు పై భయాన్ని విడాలని విద్యార్థులకు హితబోధ

### సిరికొండ పర్యటనలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



మారుమూల ప్రాంతమైన సిరికొండ మండలంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పర్యటించి విస్తృత తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రజా పాలన సేవా కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాల తదితర వాటిని ఆకస్మికంగా సందర్శించి వాటి పనితీరును నిశితంగా పరిశీలన జరిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆశ్రమ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలను, వాల్గోట్ కలాన్ గ్రామంలోని జెడ్పి హైస్కూల్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తాగు నీటి వసతి, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, వరండా తదితర వాటిని పరిశీలించిన కలెక్టర్, పనులు పూర్తయిన వాటికి తక్షణమే ఎం.బీ రికార్డు చేయాలని అధికారులను ఆదేశించారు. తుది దశలో ఉన్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు గురించి వాకబు చేశారు. తరగతి గదులను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న బోధనా తీరును పరిశీలించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న విద్యా బోధనతో పాఠాలు సులభతరంగా ఆకళింపు చేసుకోగల్గుతున్నామని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా గణితం, సామాన్య శాస్త్రం పాఠ్యాంశాలు సులభంగా అర్ధమయ్యేందుకు డిజిటల్ క్లాస్ రూమ్ ఉపకరిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలువురు విద్యార్థుల నోట్ బుక్స్ చెక్ చేసి, వారికి అందిస్తున్న బోధన తీరును గమనించారు. వార్షిక పరీక్షల్లో అందరూ 10 జీపీఏ సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు అందించడం జరుగుతోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చక్కగా చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. గణితం సబ్జెక్టు పట్ల అనవసర భయాన్ని వీడాలని, నిజానికి ఇతర సబ్జెక్టుల కంటే గణితమే సులభమని హితబోధ చేశారు. గణితంలో పట్టు సాధిస్తే, టెన్త్ తరువాత ఇంటర్, డిగ్రీ వంటి వాటిలోనూ రాణించేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, మండల ప్రత్యేక అధికారి నాగురావ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం, పంచాయతీరాజ్ ఈ ఈ శంకర్ నాయక్, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, తాసిల్దార్ రవీందర్రావు తదితరులు ఉన్నారు.

## పుట్టపాకలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

పుట్టపాక అమరవీరుల 25 వ వర్ధంతి సందర్భంగా పుట్టపాకలో మరియు మర్రి నర్సిరెడ్డి స్మారక ఆద్వర్యంలో యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ వైద్య శిబిరం ను రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకుడు బొంతల చంద్రారెడ్డి,ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంత నర్సిరెడ్డి,జిల్లా అధ్యక్షులు ఏ.పుల్లారావు డాక్టర్ గార్లు కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. పుట్టపాక లో ప్రతి సంవత్సరము రక్తదాన శిబిరాలు,వినాయక ఉచిత విగ్రహాల పంపిణీ, స్కూల్ పిల్లలకి పుస్తకాల పంపిణీ, ఆగస్టు 15 సందర్భంగా స్కూల్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం,మహిళలకు ముగ్గుల పోటీలు వంటి అనేక స్వచ్ఛంధ సేవలు చేస్తున్న ట్రస్ట్ ను ఈ సందర్భంగా కొనియాడారు.గ్రామంలో విద్యా,వైద్య పరంగా ప్రజలకు ఉపయోగపడే పనులు ట్రస్ట్ చేస్తుంది. భవిష్యత్ లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవలు ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో యశోద హాస్పిటల్స్ కు చెందిన డాక్టర్లు గుండెకు, గైనిక్, ఆర్థోపెడిక్,జనరల్ ఫిజిషియన్ మరియు కంటికి సంబంధించిన సేవలను అందించారు.ఈ శిబిరంలో 265 మంది పుట్టపాక ప్రజలు వివిధ రకాల సేవలను వినియో గించుకున్నారు.ఈ వైద్య శిబిరంలో,జిల్లా నాయకులు దోనూరి నర్సిరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకుడు సుర్కంటి శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు దొంతగాని పెద్దులు, సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్ రెడ్డి, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్ రెడ్డి, నాయకులు ఐతరాజు గాలయ్య, వర్కాల చంద్రశేఖర్, నాయకులు దొంతగాని అమరేందర్, నడికుడి నరసింహ, కొత్త శ్రీకాంత్, పిట్ట రామచంద్రం, వంగూరి సాయి కిరణ్, శివసెట్టి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కేజీబీవీలో మౌలిక వసతుల అంచనా



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ





చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న మౌలిక వసతులను గుర్తించి. వాటికి సంబంధించిన అంచనాలను తయారు చేసి పంపించాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మంగళవారం పంచాయతీరాజ్ శాఖ ఏఈ తన్నీరు శ్రీనివాసరావు కేజీబీవీ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులపై ఆరా తీశారు. పాఠశాలకు వెళ్లే రహదారి పూర్తిగా బురద మయంగా మారడంతో తహశీల్దార్ కార్యాలయం నుండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కొలతలు వేశారు. అలాగే పాఠశాల లో వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవలింగ్ కొరకు అంచనా వ్యయం తయారు చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రహరీ గోడ పై రక్షణ చర్యలకు చేపట్టాల్సిన అంచనా వ్యయాన్ని తయారు చేసారు. ఇదే విషయంపై పిఆర్ ఏఈ నీ వివరణ కోరగా.ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు ఈరోజు పాఠశాలను సందర్శించి పాఠశాలలను మౌలిక వసతులపై అంచనా వ్యయాన్ని తయారుచేసి ఎమ్మెల్యే కు పంపించడం జరుగుతుందని తెలిపారు.

## క్షయ వ్యాధికి సంబంధించిన లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి

### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్

### జిజిహెచ్ ను సందర్శించిన న్యూఢిల్లీ ప్రత్యేక కేంద్ర బృందం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్యవిభాగం



క్షయ వ్యాధికి సంబంధించిన లక్షణాలు పై ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకొని నిర్ధారణ చేసుకోవాలని జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ సూచించారు. జిజిహెచ్ నిజామాబాద్ లో ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక కేంద్ర బృంద సందర్శన అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ న్యూఢిల్లీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో "గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ" బృందం సందర్శించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ.. గాలి ద్వారా సంక్రమించే వ్యాధులలో ప్రధానంగా క్షయ (టి.బి) ముఖ్యమైనదని, ఇది దగ్గు, జలుబు ద్వారా మాత్రమే కాకుండా అంతర్గత అవయవాల తీవ్రతను బట్టి రావచ్చునని తెలిపారు. అదేవిధంగా రాత్రిపూట చెమటలు, జ్వరం, దీర్ఘకాలిక దగ్గు, ఆకలి మందగించడం, నిద్రలేమి, బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలను కలిగి ఉన్నప్పుడు కూడా క్షయవ్యాధి రావచ్చునని సూచించారు. అలాంటి సందర్భంలో పరీక్షలు చేయించుకొని నిర్ధారణ చేసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా క్షయ వ్యాధి ఉన్నవారిలో డ్రగ్ రెసిస్టెన్సీ కారణంగా మళ్లీ పునరావృతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా వీటన్నింటికీ ఆసుపత్రిలో చికిత్స ఉంటుందని ప్రజలు సరైన అవగాహనతో చికిత్సను చేయించుకోగలరని తెలిపారు.దేశవ్యాప్త 185 క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రాల్లో నిజామాబాద్ ఒకటి.. డాక్టర్ పార్థసారథి కేంద్రం నుంచి వచ్చిన డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 185 క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రాలలో నిజామాబాద్ ఒకటని, అందుకే ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. నిజామాబాద్ జి జి హెచ్ లో క్షయ వ్యాధి నిర్మూలన పై తగిన చర్యల పైన సమీక్ష నిర్వహించామని తెలిపారు. డాక్టర్ ప్రతిమ రాజ్ పర్యవేక్షణలో అన్ని రకాల నియంత్రణ చర్యలను పాటిస్తున్నట్లు, ముఖ్యంగా సిబ్బందికి వ్యాక్సినేషన్ ఏర్పాటు చేయడం, ప్రతి వారం హెచ్ఐసిసి (హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ) ద్వారా సమీక్షలు నిర్వహించడం అభినందనీయమని, వైద్యం కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి వస్తున్న రోగులకు క్షయ (టి.బి) పై అవగాహన కల్పించే విధంగా సూచనలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ పార్థసారథి, డాక్టర్ భరత్ కుమార్, ప్రమోద్ రెడ్డి, జిజిహెచ్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## కల్దుర్కి గ్రామంలో ఘనంగా బోనాలు..

టైన్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో మంగళవారం బోనాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుల సంఘాలలోని మహిళలు పెద్దఎత్తున బోనాలు తీసుకవచ్చి గ్రామంలో ఒక్క చోట కలిసి బోనాలను ఊరేగింపుగా గ్రామ దేవతల వద్దకు తీసుకవచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండాలని పశు, పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని , గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు వీడీసీ ఛైర్మెన్ గంగాధర్, మాజీ సర్పంచ్ నానా పటేల్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటిసి లక్ష్మి రాజన్న, గ్రామ పెద్దలు తుడుం బాబు, మోగులయ్య, హన్మంతు రెడ్డి , లక్ష్మణ్, ధర్మయ్య, బాలు, శివ, గంగాధర్, అశోక్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలపై ప్రజలను పోరాటాల్లోకి కదిలించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రజా సమస్యలపై ప్రజలను పోరాటాల్లోకి కదిలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలమడుగు భాస్కర్ పిలుపునిచ్చారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ జిల్లా విస్తృత సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ రాకుండా మిత్రపక్షాలతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితికి నెట్టివేయబడ్డారని, అయినప్పటికీ ప్రజల్లో మత్తత్వ భావజాలాన్ని పెంచి ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు పోవాలని ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు.మతతత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండ గడుతూ ప్రజలను సమస్యలపై పోరాటాల్లోకి కదిలించాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో వెనక పడుతుందని,ఏ విధంగా ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు జరపటంలో ప్రణాళికను లేకుండా ముందుకు పోతున్నారని, ఫలితంగా క్రమంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నదని ప్రజల అసంతృప్తిని ఉపయోగించుకొని బిజెపి మత్తుతత్వ విధానాలతో ముందు ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, దీన్ని పార్టీ శ్రేణులు గ్రహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల పైన పోరాటాలు నిర్వహించినప్పుడే ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుందని స్వతంత్ర కృషితో పాటు వామపక్ష ప్రజాసంఘాలను సమస్యల పైన కలుపుకొని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య,కార్మిక ఉద్యోగుల ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరపట్టంలో వృద్ధులకు వితంతువులకు పెంపుదలలో ఇంకా ప్రభుత్వం వేయటం లేదని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ రమ,జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు,జై శంకర్ గౌడ్, వెంకటేష్, నూర్జహాన్, కమిటీ సభ్యులు వై.గంగాధర్, నన్నే సబ్, గంగాధర్, సుజాత,రాములు,శిల్ప లింగం,వివిధ మండలాల కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# వేతన జీవులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

## రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆదాయ పన్ను చెల్లించే మధ్యతరగతి వేతన జీవులకు ఈ బడ్జెట్ లో నైనా కొంత ఊరట దక్కుతుందని ఆశించారు. ఐటీ స్లాబులను సవరించాలని, స్టాండర్డ్ డిడక్షన్ కనీసం లక్షకు పెంచాలనేది ప్రధాన డిమాండు చేశారు. పన్ను మినహాయింపును ప్రస్తుతం మూడు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచడంతోపాటు పాత విధానంలో మినహాయింపులను కూడా పెంచుతారని ఆశించారు. తద్వారా వేతన జీవుల చేతిలో మరిన్ని డబ్బులు ఆడతాయని వారి కొనుగోలు సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థ మరింతగా కళకళలాడుతుందని ఆర్థిక నిపుణులు చెప్పారు. సేవింగ్స్ పథకాలను ప్రోత్సహించాలి. 80 సీ కింద మినహాయింపు మొత్తం ఒకటిన్నర లక్షల నుంచి 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు పెంచలేదు. స్లాబులలో ఎలాంటి మార్పు లేదు. సంపద పన్ను రెండు శాతం విధించినట్లయితే దేశం లో ప్రధాన సమస్యలైన విద్యా, వైద్యం అందరికీ అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉండేదన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై పెదవి విరిసిన ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

## ఇతర రాష్ట్రాలకు ఇవ్వడంలో తప్పులేదు కానీ మన రాష్ట్రానికి ఎందుకు కేటాయించలేదు..?

## మోడీ ప్రభుత్వం ఆర్భాటంగా తెచ్చిన పథకాలు అమల్లో శ్రద్ధ చూపడం లేదు

## తెలంగాణకు భారీ బడ్జెట్ నిధులు కేటాయిస్తారని ఆశించాం.. కానీ దక్కింది శూన్యం

## బిజెపి ఎంపీలు, మంత్రులు పార్లమెంటులో మాట్లాడకపోవడం సిగ్గుచేటు

## తెలంగాణలో 8 స్థానాలు బిజెపికి ఇస్తే ఏం జరిగిందో ప్రజలు ఆలోచి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిర్మలమ్మ బడ్జెట్పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పెదవి విరిచారు. దేశంలో మైనార్టీలు, దళితులు, మహిళలు తమ భద్రతపై ఆందోళన చెందుతున్నారని, కానీ బడ్జెట్లో మహిళల భద్రత ఊసెత్తలేదని అన్నారు. ఆంధ్ర, బీహార్ కు ప్రకటించిన దాంట్లో తెలంగాణకు 25 శాతం కూడా ప్రకటించలేదని అసహనం వ్యక్తం చేశారు. వారికి ఎందుకిచ్చారు అని మేము అడగటం లేదు కానీ మాకు కూడా న్యాయం చేసి సమానంగా నిధులు ప్రకటించి వుంటే బాగుండేది అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం ఆర్భాటంగా పథకాలను తీసుకొస్తున్నామంటున్నా వాటి అమలుపై మాత్రం శ్రద్ధ కనబరచడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఆశించాం.. దక్కింది శూన్యం అని మండిపడ్డారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. రూ.48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం వాళ్లు అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి దక్కింది శూన్యమే అని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు గెలిచిన కేంద్రం మాత్రం తెలంగాణకు చిన్నచూపు చూసింది ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం తెలిపారు.ఐఐఎం సహా నేషనల్ ఇన్స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇస్తారేమో అని ఎదురుచూసినా ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ నుంచి ముంబై - నాగపూర్, బెంగళూరు - చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదన్నారు. మెగా పవర్ లూమ్ క్లస్టర్తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అన్ని శాఖల మంత్రులను అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో 8 స్థానాలను బీజేపీ పార్టీకి ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని ఆయన గుర్తు చేశారు. బీజేపీ, ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడకపోవడంలో అంతర్యమేంటని సందేహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ ఆనే పదం ప్రస్తావించలేదన్నారు. ధరల మంటను నియంత్రించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నిత్యావసరాల కొనుగోలు శక్తి క్రమంగా తగ్గుముఖం పడుతున్నదని చెప్పారు.

# మా భూములని రక్షించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు బాధిత రైతుల వినతి




టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

మా సాగు భూముల్లో పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయకుండా మీరే రక్షించాలని కోరుతూ మంగళవారం బాధిత రైతులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు.మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్లో సుమారుగా 130 మంది రైతులను భూములను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు.రెవెన్యూ మఅధికారులు మాత్రం కేవలం 15 మంది మాత్రమే కబ్జాలో ఉన్నట్టు తప్పుడు రిపోర్టులు ఇచ్చినట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.70 ఏళ్లుగా ఇదే భూములను నమ్ముకుని జీవిస్తున్న మా భూముల్లో పోలీసు శిక్షణ శిబిరం ఏర్పాటయితే తీవ్ర నష్టం వాటిల్లుతుందని సాంబశివరావు ముందు ఆవేదన వెళ్లిపోచుకున్నారు.పోలీసు శిక్షణ శిబిరాన్ని మరోచోటికి మార్పించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పోలీసు శిక్షణ శిబిరాన్ని మరోచోటకు మార్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు బచ్చనగాని గాలయ్య,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,సహాయ కార్యదర్శి సిలివేరు అంజయ్య,బాధిత రైతులు సిలువేరు వీరేశం,సిలువేరు అంజయ్య,మెగావత్ నరసింహ,బానోతు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

## ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ద్వారా అందుతున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. మంగళవారం హైదరాబాదులోని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఆగ్రో మేనేజర్ల సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ ఆగ్రో సంస్థల మేనేజర్లు రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పంటలపై వారికి అవగాహన కల్పిస్తూ ఆగ్రో ఇండస్ట్రీస్ ను లాభాల బాటలో నడిపించాలన్నారు. గత ప్రభుత్వంలో రైతుబంధు ఇచ్చి రైతందానికి అందించాల్సిన సబ్సిడీలను ఎత్తివేసి రైతంగా సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. రైతులకు సబ్సిడీపై అందించాల్సిన పనిముట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రైతులను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆగ్రో ఇండస్ట్రీస్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించి ఆగ్రో ఇండస్ట్రీస్ ను లాభాల బాటలో నడిపిద్దామని ఆయన మేనేజర్లకు సూచించారు.



ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఎండి. రాములు, మేనేజర్ మధుసూదన్, మల్లికార్జున్, రీజినల్ మేనేజర్ వెంకన్న, అయా జిల్లాల ఆగ్రో మేనేజర్లు, సిబ్బంది తదితరులు ,పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె మంగళ వారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం వైద్య సిబ్బంది నీ రోజు వారీ ఔట్ పేషెంట్ వివరాలు ఏ మేరకు నమోదు చేస్తున్నరని దవాఖాన లో ప్రస్తుతం ఏ ఏ మందులు అంధ్దుబులో ఉన్నాయి. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఈ సీజన్లో జ్వర పీడితులు ఎంత మంది ఉన్నారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి బారిన పడ్డారా అంటు అడగటంతో మన మండలంలో ప్రస్తుతం ఏ ఒక్కరు లేరని హుస్సేనా బాద్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కి నడి గూడెం మండలం లోని తెల్ల బెల్లి గ్రామానికి చెందిన చుట్టరికం వెళ్ళి అక్కడి నుంచి జ్వరం బారిన పడి మోతె మండలానికి వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగున్నట్లు తెలిపారు ముందస్తు జాగ్రత్తలు పాటించడం తో పాటు పంచాయితీ సిబ్బంది సమన్వయంతో ప్రతి గ్రామం లో నీటి నిల్వలు లేకుండా పరిసరాల పరిశుభ్రతను కాపాడటంతో డెంగ్యూ మలేరియా టై ఫాయిడ్ చికెన్ గున్యా వంటి వ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడు కోవటం జరిగిందని చెప్పారు . కలెక్టర్ దవాఖాన లో మందుల కొరత గురించి అడుగగా ప్యాన్టాబ్ జోల్ లేవని రక్త హీనత ఉన్న వారికి ఐరన్ సుక్రోజ్ వంటి ఇంజెక్షన్లు లేవని సమాధానం ఇచ్చారు. వెంటనే తెప్పించాలని డ్రగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంగన్ వాడి కేంద్రాలను పర్యవేక్షణ చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి వారం చిన్న పిల్లలకు పెద్ద వారికి ఒక సారి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి రికార్డులు తనిఖీ చేశారు అనంతరం తహశిల్దార్ కార్యాలయం లో పలు అంశాలపై చర్చిన అనంతరం మండల అభివృద్ధి కార్యాలయం లో హెల్ప్ డెస్క్ లో నిర్వహించే ప్రతి అంశం క్షుణ్ణంగా పరిశీలించారు . గ్రామ జ్యోతి పథకం అమలు ఉచిత గ్యాస్ పంపిణీ వంటి పథకాలకు లబ్ధి దారులు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవడం లో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకూ ఎంత మంది లబ్దిదారులు నమోదు చేసుకున్నారని వాటి వివరాలు అన్ లైన్ లో చెక్ చేసి చూశారు.తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలనీ కోరారు రామపురం తండా గ్రామానికి చెందిన పలువురు మహిళా రైతులు రేషన్ కార్డు లేకపోవడం తో రైతు రుణ మాఫీ కావడం లేదని విన్నవించడం తో పాత రేషన్ కార్డులు చూసి వెంటనే ఎక్కడ తప్పు జరిగిందో సరి చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. బురక చర్ల కు చెందిన వృద్ధ మహిళా ఇంటి సమస్య పై కలెక్టర్ ను వేడుకోగా రెవిన్యూ అధికారుల కు వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మండల వైద్యాధికారి నాగరాజు స్టాఫ్ నర్స్ నాగమణి తహసీల్దార్ సంగ మిత్ర యం పి డి ఓ హరి సింగ్ డిప్యూటీ తహసీల్దార్ సోమ పంగు సూరయ్య సూప రెండెంట్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఛాత్రోపాధ్యాయుల సమక్షంలోనే విచారణ చేస్తాం

## పిడిఎస్యు నాయకులకు హామీ ఇచ్చిన ఆర్జేడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగరంలో గల డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ పై ఛాత్రో పాధ్యాయులు, పి. డి. ఎస్.యు నాయకులు చేసిన ఫిర్యాదులపై వరంగల్ ఆర్జెడి సత్య నారాయణ రెడ్డి విచారణకు వచ్చారని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డిని కలిసి మాట్లాడుతూ డైట్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్ చాత్రో పాధ్యాయులను మాన సికంగా వేధించారని, ఆర్థిక అవినీతికి పాల్ప డ్డారని, 34 సంవత్సరాలుగా రూల్స్ కు విరుద్ధంగా ఒకే చోట ఉద్యోగం చేస్తున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నగర కమిటీ ఆధ్వర్యంలో చాత్రోపాధ్యాయులు విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. విచారణ నిమిత్తం ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి డైట్ కళాశాలకు రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఐతే చాత్రోపాధ్యాయులు తమ టీచింగ్ ప్రాక్టీస్ కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు, కొంతమంది డీఎస్సి పరీక్షల కోసం వెళ్లడం జరిగిందని తెలిపారు. ఏకపక్ష విచారణను వాయిదా వేసి ఫిర్యాదు చేసిన చాత్రోపాధ్యాయులు, నాయకుల సమక్షంలో మాత్రమే విచారణ చేపట్టాల్సిందిగా ఆర్జెడిని కోరామన్నారు. ఆర్జెడి సత్యనారాయణ సానుకూలంగా స్పందిస్తూ నాయకులు, చాత్రోపాధ్యాయుల సమక్షంలోనే మరోసారి డైట్ కాలేజీకి వచ్చి విచారణ చేపడతారని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నసీర్, సృజన్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 30% బడ్జెట్ కేటాయించాలి

## పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్ యన్ రాజు



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని పిడియస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్ యన్ రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో కొఠారి కమిషన్ ఆధారంగా విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 8214.57 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఈ బకాయిలను విడుదల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక వంద రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తారని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థులను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్కు సొంత భవనాలు కూడా లేవు అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉంది కనుక సొంత భవనాలను నిర్మించాలని కోరారు . మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల దానికి అనుబంధ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

TIMES OF VARTHA (24-07-24)GM_times of varha main (13-2).qxd 7/24/2024 6:28 AM Page 4



## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజలు ఆరుబయట, ఇంటిపైన నిద్రించవద్దు**

**అపరిచిత వ్యక్తులు కనిపిస్తే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలి**

**గ్రామాల్లో యువత రాత్రిళ్ళు గస్తీ నిర్వహించాలి**

**అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి**

**మోటకొండూరు మండల ఎస్.ఐ పాండు**

టైమ్స్ ఆఫ్ వార్త-మోటకొండూరు

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో మోటకొండూర్ మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్.ఐ పాండు మోటకొండూరు మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దొంగతనాలు ఎక్కువగా ఒంటరిగా ఉన్న నివాస ఇండ్లలో జరుగుతున్నాయి కాబట్టి ఇండ్లలో ఒంటరిగా నివసించేవారు జాగ్రత్తగా ఉండాలని అలాగే విలువైన ఆభరణాలు ధరించి ఆరుబయట గాని ఇంటి పైన గాని నిద్రించవద్దు అన్నారు. ప్రజలంతా తమ విలువైన వస్తువులను జాగ్రత్తపరుచుకోవాలని సూచించారు అలాగే గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు నిఘా విషయంలో ఒక సీసీ కెమెరా 10 మంది పోలీసులతో సమానమని అని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం దాతలు ముందుకు రావాలన్నారు సీసీ కెమెరాలు ఇప్పటికే ఉన్న గ్రామాల్లో దాతలు సీసీ కెమెరాలు లేని గ్రామాలకు సహకరించాలని ఈ సహకారంతో మండలంలో సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే గ్రామాల్లో ప్రజలు యువత తమ వంతు బాధ్యతగా రాత్రి వేళలో తమ విధుల్లో గస్తీ నిర్వహించాలని రాత్రి వేళలో తమ గల్లీలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ పోలీసు వారు ఏర్పాటు చేసిన మండల అధికారిక వాట్సాప్ గ్రూపులలో వీడియోల రూపంలో సమాచారం అందిస్తూ మాకు సహకరించాలని అన్నారు..

# ఏరియా వర్క్ షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో సమస్యలు తాండవిస్తున్నాయని, వెంటనే ఏరియా వర్క్ షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. ఐఎన్టియుసి బాయి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం వారు ఏరియా వర్క్ షాప్ ను సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విధుల నిమిత్తం వర్క్ షాప్ కార్మికులు గనులు, కార్మికుల కాలనీలకు మెయింటెన్స్ కోసం వెళ్లడానికి సరైన కన్వేయన్స్ వాహనాలు లేక శోచనీయమని, కార్మికులు చనిపోతే డెడ్ బాడీని తరలించే అంబులెన్స్ లో కార్మికులను పని స్థలాలకు పంపించడం సిగ్గుచేటు అని విమర్శించారు. వేలకోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న సింగరేణి కార్మికులకు కనీసం కన్వేయన్స్ వాహనాలు సమకూర్చకపోవడం శోచనీయమన్నారు. ఇంత జరుగుతున్నా ఏరియాలో గెలిచిన ఏఐటియుసి సంఘం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, అధికారులతో కుమ్మక్కై, కార్మికులను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఏరియా వర్క్ షాప్ లో సమస్యలు తాండవిస్తున్న ఏరియా వర్క్ షాప్ డివైజిఎం చూసి చూడనట్టు వ్యవహరించడం,పై అధికారులు సైతం సమస్యలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.వర్క్ షాప్ కార్మికులకు వర్క్ షాప్ లో కనీసం టాయిలెట్లు సైతం సరిగా లేవని,దీంతో షుగర్ వ్యాధిగ్రస్తులు,గని ప్రమాద కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న, కనీస సౌకర్యాలు కల్పించడంలో వర్క్ షాప్ డివైజిఎం,ఏజిఎంలు విఫల మయ్యారని ఆరోపించారు.ఆటో గ్యారేజ్ సెక్షన్లో సిమెంట్ ఫ్లోరింగ్ లేక వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుందని, సరిగ్గా క్లీనింగ్ లేక అన్ని సెక్షన్లు అన్ని చెత్త చెదరంతో నిండి పోయాయని ఆరోపించారు. వెంటనే సమస్యలపై ఐఎన్టీయూసీ నాయకులు వర్క్ షాప్ డివైజిఎం తో చర్చించగా,వెంటనే క్లీనింగ్ పనులు చేయించడం జరిగిందని, మిగిలిన సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తాని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దొరిశెట్టి చంద్రశేఖర్, మంద భాస్కర్, కారుకూరి తిరుపతి, కుప్పు స్వామి,తోట నర్సన్న, ఇక్రముద్దీన్, నక్క బాబు, ఆకుల శ్రీనివాస్, వేముల సత్తన్న, ఈద పోషం, పర్లపల్లి రమేష్, తాళ్ల రమేష్, పూరెళ్ల నరేందర్, రాజేందర్, బాలకృష్ణ, మూల ప్రభాకర్, భగవాన్ సింగ్, బానేష్, కృష్ణ స్వామి, శంకర్, సిహెచ్ శ్రీనివాస్, ఇమాముద్దీన్, కొమురయ్య, రాజకుమార్, ఏరియా స్టోర్స్ ఫిట్ కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ప్రకాష్ కుటుంబానికి సానుభూతి తెలిపిన చింతకాని ఎంపీపీ కోపూరి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జగన్నాథపురం గ్రామ మాజీ సర్పంచ్ ,చింతకాని సహకార సంఘం మాజీ అధ్యక్షులు కోలేటి సూర్య ప్రకాష్ రావు కొంతకాలంగా అనారోగ్యంతో పోరాడుతూ మృతి చెందారు. వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపా కార్యక్రమంలోచింతకాని సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, కోపూరి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూరు మండల కేంద్రంలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ పట్టణ కేంద్రంలో మాజీ డిసిసిబి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం హనుమాన్ మందిర్ లో ప్రత్యేక పూజలు చేసి. కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు , మాజీ ఎంపిపి విజయ్ ప్రకాష్, సందీప్ పాటిల్,సనేపు గంగారం, రచప్ప పటేల్, లయక్ పటేల్, అర్రిఫ్, యామ పెద్ద రాములు,శశి కాంత్,దుంపల రాజు ,యమ చిన్న రాములు,కొరిమే రఘు,రాజు పటేల్,యట వీరేశం,లాడేగం గంగాధర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వానికి నిరసనగా బిజెపి ఎమ్మెల్యేల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ నిరుద్యోగ, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిజామాబాద్ బిజెపి ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తో పాటు కలిసి ముందుగా ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి పాదయాత్రగా గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి అసెంబ్లీకి చేరుకున్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్యమైన అంశాలు ఆరు గ్యారంటీలు,ఐదు డిక్లరేషన్లు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిందని,సోనియమ్మ జన్మదినం సందర్భంగా డిసెంబర్ 9న రైతన్నలకు ఏక కాలంలో 2లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పుడు అనేక ఆంక్షలతో కొంత మందికే లక్ష రుణమాఫీ చేయడాన్ని బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలనీ వారు డిమాండ్ చేసారు. అలాగే వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలను అమలు చేయాలనీ ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ నిరుద్యోగ యువత ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వారి కళ్ళలో కారం కొట్టె ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. మేఘా డీఎస్సీ అని చెప్పి పూర్తిస్థాయిలో నోటిఫికేషన్ వేయకుండా, జాబ్ క్యాలండర్ విడుదల చేయకుండా రెండు లక్షల ఉద్యోగాలు ఏడాదిలోపు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందని రేవంత్ సర్కార్ పై మండిపడ్డారు. అదేవిధంగా భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ఇచ్చిన యువ డిక్లరేషన్ అమలు చేయాలనీ, జాబ్ క్యాలండర్ వెంటనే విడుదల చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. జరుగుతున్న అసెంబ్లీలో సమావేశంలో బిజెపి ఎమ్మెల్యేలంగా అందరం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తాం, కాంగ్రెస్ గ్యారంటీలు, హామీలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని తెలియజేసారు.

## పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అయ్యప్ప ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో మంగళవారం మాజీ డిసిసిబి చైర్మన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు, పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ డోన్ కంటి వెంకటేష్ ఆర్థిక సౌజన్యంతో భక్తులకు మధ్యాహ్నం అన్నా ప్రసాదాన్ని వితరణ చేశారు.అంతకుముందు అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ,ప్రసాద,నైవేద్యములు,సమర్పించి ఆరాధన ఇచ్చారు.నిండు నూరేళ్ళ సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని మణికంఠుడు,అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయ్యప్ప స్వామిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విఠల్ రెడ్డితో పాటు ప్రతినిధులు,భక్తులు,మాత స్వాములు,తదితరులు, పాల్గొన్నారు.

# బాలికుంట గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం



**- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**- మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా**

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ

మండల పరిధిలోని బెండలపాడు గ్రామపంచాయతీ బాలికుంట గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి డ్రైడే కార్యక్రమం చేపట్టి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సీజనల్ వ్యాధులు దరిచేరవన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో మురుగునీరు, చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, ఉండటం ద్వారా దోమలు వృద్ధి చెంది. అవి మనల్ని కుట్టడం ద్వారా విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇంటి పరిసరాలలో అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ... హెల్త్ సూపర్వైజర్ ఎస్ కె ఇమామ్, హెచ్ వి సుమతి, పద్మ, ఏఎన్ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశాలు కే రాజేశ్వరి, నాగమణి, విజయకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాన్సువాడ పట్టణంలో ఘనంగా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రం లో మాజీ డిసిసిబి చైర్మన్, రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి. అన్న దానం నిర్వహించిన కాంగ్రెస్నాయకులు, కార్యకర్తలు ఇంటి వద్దకేక్కట్చేసినారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి ,కృష్ణారెడ్డి, దాసరి శ్రీనివస్,గంగాధర్, మోహన్నాయక్, కాసుల రోహిత్, గోపాల్రెడ్డి రవీందర్సెట్ ,నార్లాసురేశ్ ,శ్రీధర్, నార్లఉదయ్, కలెక్, అజీమ్,అలిబినాబ్దుల్లా, తడ్కోల్గంగాన్నా, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ, నాయకులు కార్యకర్తలు , అభిమానులు, పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికుల బదిలీలు ఆపాలి

**ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల బదిలీలను ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య డిమాండ్ చేశారు.నిజాంబాద్ నగరపాలక సంస్థ లో పారిశుద్ధ్య విభాగంలో పనిచే స్తున్న కార్మికుల బదిలీల పేరుతో ఆందోళన గురిచేస్తున్నారని, ఆ ప్రయత్నాన్ని ఆపాలని ఏఐటీయూసీగా కోరుతున్నామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని పద్ధతిలో కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని బదిలీ చేయాలి గాని నిజాంబాద్ నగర పాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులకు బదిలీ చేస్తామనటం సరికాదన్నారు. అనేక సంవత్సరాలుగా సీనియార్టీ ప్రకారం కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని, స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, రెగ్యులర్గా రావలసిన సబ్బులు, చెప్పులు, నూనెలు, యూనిఫారాలు ఇవ్వాలని అడుగుతుంటే ఇవ్వకుండా పారిశుద్ధ్య కార్మికుల బదిలీ ఆలోచనను ఉపసంహరించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. నర్సింగరావు, నాయకులు నరసయ్య, ఒడ్డెమ్మ, చిన్న సాయమ్మ, రజిని, రాజేందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృతంగా సింగరేణి కార్మికుల సమస్యలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగినప్పటికీ ఎన్నికల్లో గెలిచిన సంఘానికి ఇప్పటివరకు గుర్తింపు పత్రం ఇవ్వక పోవడంతో జరగాల్సిన నిర్ణయాత్మక సమావేశాలు జరగక కార్మికుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం ఆయన ఏరియాలోని కేకే ఓసిపి ని సందర్శించి,కార్మిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం వలన ఏఐటీయూసీకి గుర్తింపు పత్రం అందలేదని, దీంతో స్ట్రక్చర్ సమావేశాలు జరగక,ఎన్నో కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు.ఎర్రజెండా సంఘమైన ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలుపొందడటంతో సమస్యలపై నిలదీస్తారని గుర్తింపు పత్రం ఇవ్వడం లేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అనేక హామీలను ఇచ్చిన ఏ ఒక్క నెరవేర్చలేదని ఆరోపించారు.వెంటనే సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించి,అందులో నుండి కార్మికులు 35శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం సింగరేణి నిధులను ఇష్టానుసారంగా మళ్లిస్తుందని ఆరోపించారు.సింగరేణి




కార్మికులు అనేక సమస్యలతో సతమత మవుతున్నారని, కార్మికులు నివాసం ఉండే క్వార్టర్లు సైతం సరిగా లేవని,అవి మాత్రం పాలక ప్రభుత్వాలకు పట్టడం లేదని మండిపడ్డారు. రంగుల కార్డుల విధానంతో యాజమాన్యం కార్మికులను వేధింపులకు గురిచేయాలని చూస్తుందని,వెంటనే ఆ విధానాన్ని యాజమాన్యం ఉపసంహ రించుకోవాల్సి సూచించారు.గుర్తింపు పత్రం కార్మిక సమస్యల పరి ష్కారానికి, హక్కుల సాధనకు నిరంతరం ఏఐటియుసి పోరాడుతుందని స్పష్టం చేశారు. అనంతరం పలు సమస్యలపై ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎల్ రమేష్‌తో చర్చించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్,నాయకులు వెంకటేశ్వర్లు,ఆంజనేయులు,ఓసిపి పిట్ కార్యదర్శి మర్రి కుమార స్వామి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్, నాయకులు కోటయ్య,గుమాసా తిరుపతి,గోపతి సత్య నారాయణ, నాగరాజు,తోట శ్రీనివాస్,ఈర్ప రాజేశం, సోప్పరి మల్లేష్, సారయ్య,దివాకర్,ఎస్ రవి,కే సురేష్ పాల్గొన్నారు.

## పిబిఆర్ సోషల్ మీడియా టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు, పండ్లు, పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం లింగంపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాజీ డిసిసిబి చైర్మన్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పి.బి.ఆర్.సోషల్ మీడియా టీం వారి ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు,పెన్నులు, పండ్లను, పంపిణీ చేశారు. అనంతరం చిన్నారుల నడుమ కేక్ కట్ చేసి,జన్మదిన సంబరాలు జరిపి, శుభాకాంక్షలు తెలిపారు.పోచారం భాస్కర్ రెడ్డి వీరాభిమాని కేతావత్ అశోక్ ఆర్థిక సౌజన్యంతో జన్మదిన సంబరాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో పి.బి.ఆర్.సోషల్ మీడియా టీం ప్రతినిధులు దేశాయి పేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్ తో పాటు కేతావత్ అశోక్ వారి మిత్రబృందం విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు, పాల్గొన్నారు.

## పి .బి. ఆర్. యువ సైన్యం వారి ఆధ్వర్యంలో ఘనంగా పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో పి.బి.ఆర్. యువ సైన్యం బాన్సువాడ వారి ఆధ్వర్యంలో మంగళవారం మాజీ డిసిసిబి చైర్మన్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.బి.ఆర్. యువ సైన్యం బాన్సువాడ టీం ప్రతినిధులు సయ్యద్ ఇలియాస్ అలీ,పెయింటర్ ఇందూరి శ్రీనివాస్ తో పాటు వంశీ, సోను, శ్రీనివాస్, గంగాధర్, కట్టాల సంపత్ గౌడ్,తదితరులు, పాల్గొన్నారు.


## నెమలి గ్రామంలో ఆషాడ మాస బోనాల వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసూర్లాబాద్ మండలం నెమలి శ్రీవాణి హై స్కూల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా బారిడి పోచమ్మ ఆషాడ మాస బోనాల మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పట్లతో భక్తి గీతాలతో, ఆడుతూ పాడుతూ బారిడి పోచమ్మకు బోనాలు సమర్పించారు. ధూప,దీప ,నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. గ్రామ ప్రజలందరినీ చల్లంగా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి హై స్కూల్ యాజమాన్య బృందం ప్రతినిధులతో పాటు ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, గణేష్, తో పాటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ ధాతకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన కోట దుర్గమ్మ ఆలయంలో మంగళవారం అన్నప్రసాద వితరణ దాత బచ్చు శ్వేతా-శివకుమార్ గుప్తా ధన్వంతరి ఐ హాస్పిటల్ యాజమాన్య ప్రతినిధులకు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో పూలమాల,జ్ఞాపికా,శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. విశ్వపాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై,వారి కుటుంబ సభ్యులపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఇలాగే నిత్యం అమ్మవారి సేవలో ఉండాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కుంకుమార్చన,లలిత సహస్రనామ పారాయణం చేపట్టారు.ధూప,దీప,నైవేద్యాలు,సమర్పించి హారతులు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తుల ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.ఆసక్తిగల భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించి కోట దుర్గమ్మ కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు,కాలనీవాసులు,మహిళలు,భక్తులు,పాల్గొన్నారు.

## సీసీ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన మేయర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ కంఠేశ్వర్ రోకడ హనుమాన్ అలయం వద్ద రూ.3లక్షల నిధులతో నిర్మించే సీసీ డ్రైనేజీ పనులను నిజామాబాద్ నగర మేయర్ దండు నీతో కిరణ్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో స్థానిక కర్పోరేటర్ మీసాల సవిత శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, కాలని ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేసిన మోడీ మోడీ ప్రభుత్వం

**ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ నిధులు తేవడంలో విఫలం అయ్యారు**

**రెండవసారి ఎంపీ అయినా అరవింద్ ప్రవర్తనలో,**

**ఆలోచనలో మార్పు రాలేదు**

**ఈ బడ్జెట్ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానికి చిన్న చూపునకు నిదర్శనం**

**డిసిసి అధ్యక్షుడు, తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చింది. తెలంగాణపై కేంద్రానికి వున్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం చూయించింది.రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా వున్నప్పడికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలం అయ్యారు.ధర్మపురి అర వింద్ ఐదు సంవత్సరాలు ఎంపీగా వుండిమళ్ళీ ఎంపీ అయినా కూడా తన ప్రవర్తనలో, ఆలోచనలో మార్పు రాలేదు.తెలంగాణ నుంచి బిజెపి కి నలుగురు వున్న ఎంపీలు రెట్టింపు అయి ఎనిమిది మంది అయినా కూడా రాష్ట్రానికి నిధులు రాకుండా రాష్ట్రాన్ని ఎని మిది ఇంతలు మోసం చేశారు.ఇది రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి వున్న చిన్న చూపునకు నిదర్శనం.

## గనులను సింగరేణికే కేటాయించాలి

**టిబిజికెఎస్ రాష్ట నాయకుడు ఓ రాజశేఖర్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్ మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణకు గుండెకాయ అయినటువంటి సింగరేణిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతంలోని ప్రజలకు ఆధారంగా ఉన్న సింగరేణి కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రాంత ఎంపీ లు, ఎమ్మెల్యేలపై ఉందని తెలిపారు. సింగరేణి వేల కోట్ల లాభాలు గడిస్తున్నప్పటికీ, వాటిని ఇంకా ప్రకటించకపోవడం సమంజసం కాదని, 2023-24 అధిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలను సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించి, కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా పదివేల కోట్లకు పైగా రూపాయలను పనుల రూపంలో సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అసెంబ్లీలో రాష్ట్రంలోని బొగ్గు గనులను తెలంగాణకే కేటాయించాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు గనుల కేటాయింపు కోసం కృషి చేయాలని, సింగరేణికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.

## కోలేటి మృతదేహానికి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ అశ్రునివాళి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన చింతకాని సొసైటీ మాజీ చైర్మన్ కోలేటి సూర్య ప్రకాష్ రావు మృతదేహానికి అంజలి ఘటించి నివాళులర్పించిన వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు వారితో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, బిఆర్ఎస్ వేముల నర్సయ్య,గడ్డం శ్రీను,ఆళ్ళ పానకాలరావు,ఆలస్యం నాగయ్య పాల్గొన్నారు.

## చందూర్ మండల కేంద్రంలో ఘనంగా పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి అభిమానులు జన్మదిన వేడుకలను ఏడుపాయల దుర్గ భవాని ఆవరణంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది కార్యకర్తలు అభిమానుల తోపాటు ఫ్యాక్స్ అధ్యక్షులు ప్యారం అశోక్, మాజీ ఏఎంసి కవిత అంబర్ సింగ్, కిసాన్ రైతు అధ్యక్షులు గుర్ల సాయిలు, గుర్ల మల్లయ్య ,ఎర్రపోసాని చిన్న సాయిలు, బుర్ర చిన్న సాయిలు, వై. సాయిలు, జి. సాయిలు, సి. గంగారాం ,బెల్దారి సాయిలు, పసుపు సాయిలు, చాకలి పెద్ద సాయిలు, గుర్ల పెద్ద సాయిలు, గుర్ల పెద్ద సంగయ్య , వెంకన్న , సాయిలు, యనం లక్ష్మణ్, మహేందర్, పి. రమేష్, పి. గంగారాం, పసుపు సాయిలు, నడిపి సంగయ్య, పి.బి.ఆర్. నాయకులు, అభిమానులు, పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో మంగళవారం బిఎంఎస్ 70వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దొనికన రమేష్ గౌడ్ బిఎంఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ,బిఎంఎస్ నినాదం దేశం కోసం పని చేద్దాం,తగిన వేతనం సాధిద్దామని తెలిపారు. దేశం లోని బిఎంఎస్ యూనియన్ కు ఎక్కువ గల సభ్యత్వం కలదని,పది సంవత్సరాలకు ఒకసారి బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించుకుంటామన్నారు.ఏరియాలో బిఎంఎస్ ను బలోపేతం చేసి,రాబోయే రోజుల్లో బిఎంఎస్ గెలుపు కృషి చేస్తామని తెలిపారు. కార్మికులకు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుపతి,శెట్టి వీరన్న, ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శులు పలకపాటి సంతోష్,బూడిద వెంకటేష్,కోశాధికారి మాసాల రవీందర్, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, అచ్చ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-07-24)GM_times of varha main (13-2).qxd 7/24/2024 6:28 AM Page 6



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-07-2024



# బైలాకు విరుద్ధంగా భవాని గీత శ్రామిక సహకార సంఘం

**మొదటి 15 మంది స్వామి గౌడ్ రక్తసంబంధీకులే**

**ఇతర గ్రామాలు, జిల్లాలు, విదేశాల వారికి నిబంధనలకు విరుద్ధంగా సభ్యత్వం**

**కలెక్టర్కు ఫిర్యాదు చేసిన గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భవాని గీత పారిశ్రామిక సహకార సంఘం నిజామాబాద్-3 బైలా కు విరుద్ధంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉందని గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సేపూరు స్వామి గౌడ్ కు సంబంధించిన ఈ సహకార సంఘంలో అనర్హులైన వారిని అందలం ఎక్కిస్తున్నారని ఆయన అన్నారు.వాస్తవంగా వారు వృత్తిలో లేనప్పటికీ, గీత కార్మిక వృత్తి తెలియని వారికి,విదేశాల్లో ఉన్నవారికి మొదటి సభ్యత్వంలో వారి కుటుంబ సభ్యులకు స్థానం కల్పిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వాస్తవంగా గీత వృత్తి వచ్చిన వారికి,స్థానిక స్థిర నివాసం ఉన్నవారికి సొసైటీలో అవకాశం కల్పిస్తూ అక్రమంగా చొరబడిన గ్రామాల్లో టిఎటి లైసెన్స్ దారులను వివిధ జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ సభ్యులుగా కొనసాగుతున్న వారిని తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రధానంగా భవాని గీత పారిశ్రామిక సహకార సంఘంలో స్వామి గౌడ్ రక్తసంబంధీకులైన వారు మొదటి నుంచి 15 వరకు ఉన్నారని ఆరోపించారు.బైలా సెక్షన్ 6 (2) (బి) లోని వివరణ ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో వేరువేరు కుటుంబాలకు చెందిన వారై ఉండాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా వీరికి సంఘ సభ్యత్వం ఇచ్చారని ఆరోపించారు.16 నుంచి 27 వరకు ఆయనకు సంబంధించిన బంధువులలో సొంత గ్రామానికి చెందిన 8 మంది ఉన్నారని,మిగతా వారంతా వేరే వేరే గ్రామాలకు చెందిన వారితో టాపింగ్ టెస్ట్ సమయంలో వారి అడ్రస్ మార్పులు చేస్తూ చేర్పించారని ఆరోపించారు. వాస్తవంగా సంఘ బైలా సెక్షన్ 19 (1) లోని వివరణ ప్రకారం సంఘ స్థానికులై ఉండాలన్నారు.అడ్మిషన్ నెంబర్ 5, 39 సభ్యులైన వీరు సంఘ రిజిస్ట్రేషన్ సమయంలో దుబాయ్ లో ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా ఇతర సంఘాల్లో సభ్యులైన వారికి సైతం ఈ భవాని గీత పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం కల్పించడం అధికార దుర్వినియోగం అని ఆయన ధ్వజమెత్తారు. దీంతోపాటు ఇతర జిల్లాలకు చెందిన వారికి సైతం ఆధార్ కార్డులలో తాత్కాలిక అడ్రస్ లు మారుస్తూ సభ్యత్వం కల్పించారన్నారు.అయితే 2020 నవంబర్ 23న సర్వసభ్య సమావేశం ఎక్సైజ్ శాఖ డి సి ఓ సమక్షంలో జరిగిందని,స్థానికంగా నివాసం ఉంటున్న నిజమైన గీత కార్మికులకు టాపింగ్ టెస్ట్ నిర్వహించి కొత్త సభ్యులుగా తీసుకోవాలని చేసిన తీర్మానం ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపించారు.2022లో కొత్త కమిటీ ఎన్నికైన నాటి నుంచి ఇప్పటివరకు సర్వ సభ్య సమావేశం నిర్వహించలేదని, దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు ఉన్నాయని ఆయన వివరించారు. దీనిపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపించి నిజామాబాద్ - 3 భవాని గీత పారిశ్రామిక సహకార సంఘం పై చర్యలు తీసుకోవాలని ఆయన ఆరోపించారు.ఈ అక్రమాలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో కలెక్టర్ ఫిర్యాదు చేశారు.

## శ్రీ గుర్జు మైసమ్మ తల్లికి అమ్మవారికి వెండి కిరీటం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలో శ్రీ గుర్జు మైసమ్మ తల్లి అమ్మవారికి 11 తులాలతో వెండి కిరీటం తయారు చేయించిన గ్రామానికి చెందిన దాతలు షేక్ పకీర్ సాహెబ్ - జాన్ బీ వారి కుమార్తెలు షేక్ హసీన (గ్రామ దీపిక) షేక్ జరీనా (బ్యాంకు మిత్ర) వారు త్వరలో జరగబోయే ఆషాడ మాసం బోనాల కార్యక్రమంలో అమ్మవారికి కిరీటం ఏర్పాటు చేసి మొక్కులు చెల్లించుకోనున్నారు.

## హెచ్ వన్ ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

అవుట్సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న ఏ నేమ్స్ వారి స్థానాలలో రెగ్యులర్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఏఎన్ఎంలు సాధారణ బదిలీలలో భాగంగా వీరి స్థానాలలో బదిలీ అయ్యారు. అవుట్సోర్సింగ్ ఏ నేమ్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ని ఖమ్మం జిల్లా హెచ్ వన్ ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏన్ నేమ్స్ జీతాలు రెండు నెలలుగా జీతాలు విషయాన్ని గుర్తు చేయడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు ఈ సందర్భంగా స్పందిస్తూ వీరి ఉద్యోగానికి ఇటువంటి ఆటంకం ఉండదని హామీ ఇచ్చారు.అదేవిధంగా మరికొద్ది రోజుల్లో మీరు ఎదుర్కొంటున్న సమస్యని త్వరలోనే పరిష్కరించుటకు హెచ్ వన్ 1యూనియన్ ఆధ్వర్యంలో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ వి కృష్ణా రావు ఎన్ సందీప్ అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం ప్రతినిధులు గీత, రాజ్యలక్ష్మి, షమీనా, నాగమణి,అనూష, అరుణ, శిరోమణి, మౌనిక ,రాధిక ,అంజమ్మ , నసీమా మేరీ, శ్రావణ సంధ్య, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు...

## సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్,మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి,పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్లు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాధర్ తిలక్,చంద్రశేఖర్ ఆజాదల జయంతులను పురస్కరించుకొని పట్టణంలోని అంగడి బజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శ్రీవచ సేవాసమితి ఆధ్వర్యంలో పెన్నులు,పెన్సిళ్లు, వాటర్ బాటిళ్లు, నోట్ పుస్తకాలు,కంపాక్స్ బాక్సులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై,విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవా సమితి సభ్యులను వారు అభినందించారు.ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని,ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు ఉప్పలంచి చంద్రకాంత్, దాసరి శ్రీకాంత్, మాచర్ల వెంకట్ స్వామి, సాగర్, పట్టణ వాసులు రాచర్ల గణేష్, భీమానాథుని సదానందం, కిషోర్, వేణుగోపాల్, సంపత్, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తులను త్వరితగతిన వెబ్సైట్లో నమోదు చేయాలి

**జిల్లా వ్యవసాయ అధికారిని జి కల్పన**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రైతు బీమా దరఖాస్తులను అన్నిటిని త్వరితగతిన వెబ్సైట్లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని జి కల్పన సూచించారు. మంగళవారం ఆమె మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలో గల రైతు వేదికను సందర్శించి, రైతు రుణమాఫీ దరఖాస్తులను, రైతు బీమా దరఖాస్తులు పరిశీలించారు. ఈసందర్భంగా రైతు వేదికకు విచ్చేసిన రైతు రుణమాఫీ పై అనుమానం ఉన్న రైతులకు నుండి దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిశీలించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అదేవిధంగా రైతు బీమా దరఖాస్తులను సైతం పరిశీలించి, అర్హత ఉన్న రైతులందరూ రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి రైతు తప్పనిసరిగా రైతు బీమా లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క రైతు దరఖాస్తులను వెనువెంటనే రైతు బీమా వెబ్సైట్లో నమోదు చేయాల్సిందిగా మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి కి సూచించారు.

## మాన్ కైండ్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రగతి మహిళా కళాశాల విద్యార్థినులకు ఋతు సమస్యలపై అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానందనగర్ లో గల ప్రగతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థి నులకు రుతు సమస్యలపై అవ గాహన సదస్సు నిర్వ హించారు. డాక్టర్ హరిత ఆధ్వ ర్యంలో విద్యా ర్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పౌష్టికాహారం, శారీరక మానసిక దృఢత్వము, పిరియడ్స్ సమయంలో వచ్చు సమస్యల పైన విద్యార్థులకు ఉన్న సందేహాలకు డాక్టర్ హరిత నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రవీందర్ రావు, ప్రిన్సిపాల్ హిమబిందు, అధ్యాపకులు అస్మా, అధ్యాపకులు మాన్ కైండ్ ఫార్మా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు...

## సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సిరికొండ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్-పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. మధుమేహం, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సగటున ఎంతమంది రోగులు వస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యుల కొరత ఉన్న చోట కాంట్రాక్టు పద్ధతిన డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, వసతి గృహాలను కనీసం వారానికి ఒకసారైనా వైద్యులు సందర్శించి విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి సైతం ఆరోగ్య పరీక్షలు జరపాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు సమకూర్చిన సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, మండల ప్రత్యేక అధికారి నాగురావ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం, పంచాయతీరాజ్ ఈ ఈ శంకర్ నాయక్, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, తాసిల్దార్ రవీందర్రావు తదితరులు ఉన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను విజయవంతం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫోటో టెక్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి కోరారు. మండల కేంద్రంలోని మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఫోటో ఎక్స్పో కార్యక్రమం వాల్ పోస్టర్లను మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ, హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కెబిఆర్ కన్వెన్షన్ హాల్ లో జూలై 26, 27, 28 మూడు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ల పండుగైన హైదరాబాద్ ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమాన్ని ఫోటో, వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షుడు ఆర్ సుజిత్, కార్యదర్శి పసుల రవి, ప్రచార కార్యదర్శులు కందుకూరి శ్రీకాంత్, రామసాని సురేందర్, కేశవేణి హరికృష్ణ, కార్యనిర్వహణ కార్యదర్శి జూపాక సది, సభ్యులు సిహెచ్ రవి, బి అంజి, డి రమణ, కే రాము, సాయి, ఆర్ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**రైతులకు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





వరదలతో పంట నీట మునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి,ఆదుకుంటామని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన నియోజకవర్గంలో కోటపల్లి మండలంలో వరద ముంపు గురైన ప్రాంతాలను సంద ర్శించారు. కోటపల్లి మండలంలోని దేవులవాడ గ్రామంలో వరదలతో బురదమయం అయిన రోడ్లను ఎడ్ల బండి పై పర్యటిస్తూ, పరిశీలించారు.గ్రామంలో రోడ్లకు వెంటనే 12 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. కోటపల్లి మండలం అన్నారం గ్రామ శివారులో ప్రాణహిత నది ఉప్పొంగడంతో మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్నారం, శీర్ష, జనగామ, సుపాక, వెంచపల్లి గ్రామాల్లో కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో పంటలకు నష్ట వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత మంత్రితో మాట్లాడగా కాళేశ్వరంనకు సంబం ధించిన అన్ని గేట్లు, మ్యారేజ్ గేట్లు ఎక్కడ మూసి లేవని, అయిన ప్పటికీ నష్టం వాటిల్లిందని తెలిపారు. పంట నష్టం సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతాన్ని,రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రైతులకు త్వరలోనే రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని,నష్టపోయిన రైతులకు తప్పక న్యాయం చేస్తామన్నారు. శీర్షా గ్రామంలో వర్షాన్ని సైతం లెక్కకుండా ట్రాక్టర్ పై వెళ్లి, మునిగిపోయిన పంట పొలాలు పరిశీలించారు. మునిగిన పంట పొలాలకు నష్టపరిహారం అందించేది కృషి చేస్తారని, శాశ్వత పరిష్కారం కోసం కరకట్టల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-07-2024


## కేసులు పెండింగ్ లో ఉండకుండా చూడాలి..

జిల్లా ఎస్పీ సింధు శర్మ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

కేసులు పెండింగ్ లో ఉండకుండా చూడాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం ఆమె మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంతో పాటు, భిక్కనూరుపోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేసులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కొన్ని కేసులు పెండింగ్ లో ఉండడంతో,అవి ఎందుకు అలా ఉన్నాయని,పోలీస్ అధికారులను ప్రశ్నించగా,పరిష్కారం కాని కొన్ని కేసులకు సంబంధించి కోర్టులో పెండింగ్ లో ఉన్నాయని వివరించారు.హైవే పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని,వాహన తనిఖీలు ను ముమ్మరం చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు.సర్కిల్ స్టేషన్ తో పాటు, పోలీస్ స్టేషన్ కార్యాలయలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన ఆమె పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.గుడ్ పోలీసింగ్ అంటూ కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు,బిక్కనూర్ సిఐ సంపత్ కుమార్,ఎస్సై సాయి కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సిట్టింగులకు అనుమతిస్తే కేసులు నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

దాబా హోటలలో మద్యం సి ట్టింగులకు అనుమతిస్తే కేసులు నమోదు చేస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ హెచ్చరించారు. మండల పరిధిలో గల దాబా హోటల్ యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి హోటల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మద్యం సిట్టింగులు ఉండటం వలన రహదారి పై ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ విషయంలో యజమానులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సాయి కుమార్ ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఆర్యవైశ్య వాసవి క్లబ్ సభ్యులు




టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇటీవల మరణించిన మెట్టు ప్రవీణ్ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లాడి సుదర్శన్, పబ్బ బాలాజీ, బుషిని శేఖర్, నీల లింగం, మాసేటి శ్రీనివాస్, శ్రీనివాస్, అల్లాడి బాల్ చంద్రం, అల్లాడి మల్లేశం, సంతోష్, ముఖేష్, బచ్చుల శ్రీనివాస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఎల్లవేళలా అండగా ఉంటా



- మండలం ఉన్న సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు
- ఉద్యమకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం
- జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

తెలంగాణ ఉద్యమ కారుడి కుటుంబానికి జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి అండగా నిలిచారు. ఇటీవల గుండె పోటుతో మరణించిన తెలంగాణ ఉద్యమ కారుడు పాలడుగు తిరుపతి కుటుంబ సభ్యులను మంగళవారం జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి పరామర్శించారు. ముందుగా తిరుపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ కారుల పోరాట ఫలితమే స్వరాష్ట్ర కల నెరవేరిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ప్రతి ఇంటికి చేరేలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మండలంలో ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టి తీసుకొస్తే ఎమ్మెల్యే, మంత్రుల, దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, నున్న వెంకటేశ్వర్లు, నన్నక, సంపత్, మండల సేవాదళ్ అధ్యక్షులు బుంగ శ్రీను, బడుగు కృష్ణవేణి, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రాములు, పట్టీలు శ్రీరంగం నాగభూషణం, బడుగు శంకర్, కుక్కమూడి తిరుపతి, కడియాల పుల్లయ్య, భోగి సైదయ్య, వేముల కోటి, కళ్యాణపు శంకర్, మెకానిక్ చారి, నాగుల్ మీర, బడుగు వెంకటేశ్వర్లు, బడుగు రాములు, మనోహర్, చుక్కయ్య, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎకరానికి 20వేలు నష్టపరిహారం చెల్లించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వరదలతో పంట నీట మునిగి నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయలు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలంలో ప్రాణహిత పరిహారక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన వరదలు వచ్చి, నీట మునిగిన పంట పొలాలను మంగళవారం బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో వెంచపల్లి గ్రామం నుండి దేవులవాడ గ్రామం వరకు వరదలు వచ్చి నీట మునిగిన పంటలకు ఎకరానికి 20వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ ప్రాంతంలో కొన్ని వేల ఎకరాల పంట పొలాలు నీట మునిగి, వందలాది మంది రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఈ ప్రాంత రైతులు ప్రతి సంవత్సరం వరదల తాకిడికి పంట నష్టపోతే, వారికి ఒక్క రూపాయి నష్టపరిహారం చెల్లించలేదని, ప్రస్తుతం చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గతంలో బీజేపీ పార్టీలో ఉన్న సమయంలో వరదలు వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే వివేక్ ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందున సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నడుస్తున్నందున ఈ ప్రాంత రైతులకు నష్టపరిహారం బడ్జెట్లో కేటాయించి, రైతులకు వెంటనే 20వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, మంత్రి రామన్న, పట్టి వెంకటకృష్ణ, పున్నం చంద్, కషెట్టు నాగేశ్వర్ రావు, పానుగంటి మధు, జాడి తిరుపతి, కొండపాక చారి, శివకృష్ణ, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు ఇవ్వవద్దు




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలోని ఏడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించిందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, కార్యదర్శి ఎండి రఫియా డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులలకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో, అప్పులు చేసి, ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, విద్యార్థులకు వంట చేసి పెడుతున్నామన్నారు. దీనికి తోడు విద్యార్థులకు రాగి జావా పోయాలని తెలపడంతో మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలవుతున్నారని, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచడం లేదని, కార్మికుల జీతాలు పెరగడం లేదని దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని లేదా అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న విధంగా గుడ్లను సరఫరా చేయాలన్నారు. రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని, కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, సహాయ కార్యదర్శి దూలం శ్రీనివాస్, నాయకులు గట్టు మహేందర్, సమ్మయ్య, సరిత, మధునమ్మ, లక్ష్మీ, కళావతి, జ్యోతి పాల్గొన్నారు.

## పర్యావరణ అనుమతులు కై అవగాహన సదస్సు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో అధికారులకు కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ జిఎం జివిఎల్ గణపతి గనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల గురించి అవగాహన కల్పించారు. మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఏ మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పర్యావరణం దానికి సంబంధించిన చట్టాల గురించి వివరించారు. అనంతరం ఈ నెలాఖరున పదవి విరమణ పొందబోతున్న కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ జిఎం జివిఎల్ గణపతి ని ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రవిప్రసాద్, సింగరేణి ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం లు మనోహర్, రవి ప్రసాద్ లు మాట్లాడుతూ, గణపతి సింగరేణికి చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

TIMES OF VARTHA (24-07-24)GM_times of varha main (13-2).qxd 7/24/2024 6:28 AM Page 8



## హెచ్‌ఎం లతో సమీక్ష సమావేశం నిర్వహించిన డీఈవో




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, మండల నోడల్ ఆఫీసర్లు, టి ఎస్ ఎం ఎస్ ప్రిన్సిపాల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వీ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పై ఎజెండాలో ఉన్న అంశాలపై చర్చలు జరిపి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి సి బి సీతయ్య, సమ్మిళిత విద్యాధికారి బి. శ్రీనివాసరావు, ఏఎస్ఓ జీవన్, సైన్స్ విద్యాధికారి సాయిలు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎం. శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## డ్వాక్రా గ్రూపులకు రుణాలు అందించాలి



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

డ్వాక్రా గ్రూపులకు రుణాలు అందించాలని మండల ప్రత్యేక అధికారి రజిత చెప్పారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐకెపి అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు మండలంలో డ్వాక్రా గ్రూపులకు అందించిన వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ. ప్రతి మహిళ సంఘంలో సభ్యురాలు చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిపిఎం, సుధాకర్, శ్రీనాథ్, బాబు, ఇంద్రసేనారెడ్డి, రఘువీర్, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్ఐ నుంచి ఎస్సైగా దారెల్లి బాలస్వామికి పదోన్నతి

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గత రెండు సంవత్సరాలుగా ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న దారెల్లి బాలస్వామి ఎస్సైగా పదోన్నతి పొందారు. పదోన్నతి పై ఎస్ఐ గా కొత్తగూడెం జిల్లాకు వెళ్తున్నట్లు అయన తెలిపారు. గత 41 సంవత్సరాలుగా పోలీస్ విధుల్లో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాలస్వామి స్వగ్రామం మండలానికి పక్కనే ఉన్న చింతకాని, తనకి పదోన్నతి కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి, జిల్లా పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బాలస్వామి ఎస్సైగా పదోన్నతి పొందడం పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## రావినూతల గ్రామపంచాయతీ కార్యదర్శిగా వెంకటరమణ



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామ పంచాయతీ కార్యదర్శి గా నాయుడు వెంకట రమణ ఈమె తిరుమలాయపాలెం మండలం బీరోల్ గ్రామంలో విధులు నిర్వహించారు బదిలీపై రావినూతల గ్రామపంచాయతీ కార్యదర్శి గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–

దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత భారత్ లక్ష్యంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో పార్టీ జిల్లా కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశాన్ని ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా బడ్జెట్ లో కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ లో ముద్ర రుణాల పరిమితిని 10 లక్షల నుండి 20 లక్షల వరకు పెంచడం జరిగిందని, నూతనంగా ఉద్యోగాల్లో చేరే యువతకు కేంద్ర ప్రభుత్వం 15వేల ప్రోత్సాహకం అందించడం కోసం నిధులు బడ్జెట్ లో కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి, నైపుణ్యం, సమగ్ర వనరుల అభివృద్ధి, పట్టణ అభివృద్ధి వంటి రంగాలకు సైతం భారీగా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అదే విధంగా భారీగా ప్రధాన మంత్రి అవాస యోజన పథకం ద్వారా ఇండ్లు, గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గ్రామాల్లో రోడ్లు నిర్మాణం కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, వీరమల్ల హారి గోపాల్, రమేష్ జైన్, నరేష్ జైన్, పల్లి రాకేష్, అమీరిశెట్టి రాజు, బోలిషెట్టి అశ్విన్, రెడ్డిమల్ల అశోక్, బింగి సత్యనారయణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## క్రింది ప్రాంతం పొలాలకు నీరు అందేలా చర్య తీసుకోవాలి

### ఏఈ కి వినతి పత్రంఅందజేత.

### వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం.

టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ జూలై 23.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ ఈరోజు వలిగొండ మండలం నుండి క్రింది ప్రాంతాల కు పంటలు పండించుకునే విధంగా నీళ్లు రావడంలేదని క్రింది ప్రాంతం రైతులకు పొలాలకు నీళ్లు వెంటనే విడుదల చేయాలని. ఏఈ వేణుగోపాలరావు సార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. మీడియాతో ఆయన మాట్లాడుతూ వలిగొండ మండలం నుండి క్రింది ప్రాంతాల చెరువులు వెల్వేర్తి .పులిగిల్ల. మొగిలిపాక .ఆరూరు. వెంకటాపురం. పాలడుగు. పల్లెర్ల. గ్రామాల చెరువులలో నీళు లేక రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నరూ .దీనికి కారణము సంగం దగ్గర భీమలింగం దగ్గర షెటర్లు పూర్తిగా మూసి వేయడం జరిగింది. క్రింది ప్రాంతం లో ఉండే చెరువులకు నీరు వచ్చేది ఆగిపోవడం జరిగింది . ఈ విషయంపై ఏఈకి ఈరోజు వినతిపత్రం అందజేసినాము. దీనిని పూర్తిగా పై అధికారులు పరిశీలించి వెంటనే క్రింది ప్రాంతం వారికి నీరు వచ్చే విధంగా షెటర్లు పైకి లేపి నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని. నీళ్లు అందగా పంటలు ఎండిపోయి ఆందోళనకు గురి అవుతున్నారని వెంటనే చర్య తీసుకోకుంటే. ఈ విషయం పైన కలెక్టర్కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని. ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి .మరియు ఎంపీ. మరియు జిల్లా మంత్రివర్యులు స్పందించి వెంటనే దిగువ ప్రాంతానికి నీరు వచ్చే విధంగా సంఘం భీములింగం దగ్గర సెంటర్లు పైకి లేపి నీరు విడుదల చేయాలని మీడియా ద్వారా మాట్లాడి కోరినారు. ఈ కార్యక్రమంలో రైతులు బరిసెట్టి కృష్ణవేణి చంద్రకళ కమల సాలమ్మ సూర్య కళ జక్క శ్రీశైలం రాంరెడ్డి మాజీ ఎంపీటీసీ ఉప్పల్ రెడ్డి సర్పంచ్ మాజీ పల్లెర్ల లింగారెడ్డి ఎంపీటీసీ మాజీ సోలిపురం నరసింహారెడ్డి మరియు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బునాది గాని కాలువ పునర్నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలి

### ఇక్కడి ప్రాంతం రైతుల పొలాలకు నీళ్లు వచ్చేలా చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలి

### స్థానిక ఎమ్మెల్యే .ఎంపీ. మరియు జిల్లా మంత్రివర్యులు చొరవ తీసుకోవాలి

### వలిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ బునాది గాని కాలువ 2006లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులు విజ్ఞాపన కొరకు స్పందించి నిధులు కేటాయించి కాలువ మరమ్మతులు ప్రారంభించినారు. గత ప్రభుత్వం కేసీఆర్ పాలనలో పది సంవత్సరాలు కాలయాపన చేసి కేసీఆర్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే మరియు ఎంపీ గారు ఒకసారి కూడా ఈ కాల్వ గురించి ఆలోచన చేయలేదు. ఇక్కడి రైతుల ఆవేదనలను పట్టించుకోలేదు స్పందించలేదు. ఒక్కరోజైనా బునాదిగాని కాలువ ను చూసి నా పాపాన పోలేదని. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడి రైతుల ఆవేదనను అర్థం చేసుకోవాలని. ఇక్కడి రైతు కుటుంబాలు వ్యవసాయం చేసుకొనుటకు సరైన నీళ్లు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని. అసెంబ్లీలో బునాది గాని కాలువకు బడ్జెట్ కేటాయించి. వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని బునాది కాలువ పూర్తి అయితే . ఆలేరు నియోజకవర్గం లోని కొన్ని చెరువులు మరియు తుంగతుర్తి నియోజకవర్గంలోని కొన్ని చెరువులు మరియు బోనగిరి నియోజకవర్గంలోని కొన్ని చెరువులు పూర్తిగా నిండి సస్యశ్యామలం అవుతాయని. బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి .ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించి. జిల్లా మంత్రిగారు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ద్వారా బడ్జెట్ కేటాయించి బునాది గాని కాలువను పూర్తి చేయాలని మీడియాతో రైతులు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి రైతులు పైల్వాన్ పురం రైతులు రేపాక రైతులు, రేసు బుచ్చిరెడ్డి ఎలిమినేటి సురేష్, రేకుల ప్రభాకర్, గణేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గొర్ల ఐలయ్య, మన్యం ప్రభాకర్ రెడ్డి , బి నరసింహ, పైల వెంకటరెడ్డి, కందిపప్పు రెడ్డి కందాల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా పదోన్నతి కల్పించాలి

### కార్మికులకు లాభాల వాటా 35 శాతం చెల్లించాలి

### ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–

సింగరేణిలో 190/240 మాస్టర్లు పూర్తిచేసిన బదిలీ వర్కర్లకు వెంటనే జనరల్ మజ్దూర్లుగా పదోన్నతులు ఇవ్వాలని, సింగరేణి వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాలవాట చెల్లించాలని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో సింగరేణి సిఎండి బలరాం నాయక్ వినతిపత్రం అందజేసి, అనంతరం పలు సమస్యలపై సీఎండీ తో చర్చించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ, సింగరేణిలో కొత్తగా ఉద్యోగం పొంది 2023 డిసెంబర్ 31 నాటికి 190/240 మాస్టర్లు పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లకు ఇప్పటికి జనరల్ గా పదోన్నతులు ఇవ్వలేదన్నారు అదేవిధంగా 2023 24 ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు కావస్తున్నా ఇంకా లాభాలవాట ప్రకటించలేదని తెలిపారు వెంటనే బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా పదోన్నతి కల్పించడంతోపాటు, కార్మికులకు లాభాల వాటా 35 శాతం ప్రకటించి, వాటిని ఆగస్టు నెలలో కార్మికులకు చెల్లించాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం

### జిల్లా మైనార్టీజనరల్ సెక్రెటరీ జానీపాషా

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్.కె షాబీర్ పాషా (అలియాస్ జానీ) విమర్శించారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ తెలంగాణ రాష్ట్రం పైన లేదని మండిపడ్డారు. నిరుద్యోగులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు.

## ఘనంగా లోకమాన్య బాలగంగాధర్ తిలక్ చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

### 'స్వరాజ్యం నా జన్మ హక్కు' స్వరాజ్య సాధన కోసం జీవితాన్నే త్యాగం చేశారు...




టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

ఈ సంధర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ మనం అనుభవిస్తున్న స్వాతంత్రం.. ఎందరో మహోన్నత వ్యక్తుల త్యాగాల ఫలితం. స్వాతంత్ర పోరాటంలో సమిధలుగా మారి.. ప్రస్తుత సమాజానికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచారు. అటువంటి వారిలో బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్.. ఒకరు 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అంటే, ఇంకొకరు స్వరాజ్య సాధన కోసం జీవితాన్నే త్యాగం చేశారు అన్నారు. బాలగంగాధర్ తిలక్ తన మాటలతో యువతలో స్ఫూర్తిని రగిలించి, స్వరాజ్య సాధన దిశగా సాధారణ ప్రజలను సైతం ముందుకు నడిపించారు అని అన్నారు. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించి, దాన్ని ఎప్పటికైనా సాధించి తీరుతానంటూ శపథం చేసిన ముందుకు సాగిన మహనీయుల్లో ప్రాతఃస్మరణీయుల్లో మొదటి వారు తిలక్ అని గుర్తు చేశారు. జాతీయవాదిగా, సామాజికవాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించి, దేశవ్యాప్తంగా సామాన్యులు సైతం ఆ ఉద్యమంలో పాల్గొనే విధంగా చేయడంలో ఆయన పాత్ర అమోఘమైనది అని అన్నారు. అందుకే ఆయన్ను సంపూర్ణ స్వరాజ్యోద్యమానికి పితామహుడిగా చరిత్రకారులు చెబుతారు అని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్ , కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, సాలాది శంకర్, వేముల మహేష్ ,పసుపులేటి ప్రసాద్, పులగం సుబ్బు ,అంజి ,సత్యసాయి ,వెంకట్ ,దొరబాబు శ్రీనివాస్ గోవింద్ ,సూర్య, గంటా నవీన్, బండారు సత్యనారాయణ , మారుతి , అశోక్ తదితరులు పాల్గొన్నారు...

## ఎనిమిది మంది ఎంపీలను ఇచ్చిన తెలంగాణకు మోడీ ప్రభుత్వం మొండిచేయి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మండిపాటు

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



కేంద్ర బడ్జెట్ లో బిజెపి పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపారని, మోడీ ప్రభుత్వం తెలంగాణపై సవతి ప్రేమ చూపుతుందని, ఇది కేంద్ర బడ్జెట్ కాదని బిజెపి బడ్జెట్ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంధోజు రవీంద్రచారి మండిపడ్డారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన విరుచుకుపడ్డారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పదాన్ని పూర్తిగా నిషేధించారని, వివక్ష లేని వికసిత్ భారత్ కోసం ప్రధాని మోడీ కృషి చేయాలని అందోజు హితవు పలికారు. బిజెపి కేంద్ర మంత్రులు కుర్చీకోసం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఉన్న తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేదని, విభజన హామీలు నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలేదని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, తెలంగాణకు అధిక నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తమ పదవులకు రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాల సీఎంలకు భయపడే తన పదవిని కాపాడుకోవడానికి వారి గొంతెమ్మ కోరికలను బడ్జెట్లో కేటాయించి, తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు విస్మరించారన్నారు. 8 ఎంపీ సీట్లు ఇచ్చిన తెలంగాణకు కృతజ్ఞతకు బదులుగా కక్షపూరితంగా వ్యవహరించాలని, బిజెపి అడుగులకు మడుగులు వత్తే పార్టీలకే బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
24-07-2024



# అన్నమో రామచంద్ర అంటూ వేడుకుంటున్న గిరిజనులు

**ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మా బ్రతుకులు ఇంతేనా...**

**మా బ్రతుకులు మార్చేవారు ఎవరూ లేరు అంటున్న గిరిజన తండావాసులు**





టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండ లంలోని ఐదు దోనాల తండా ఒక ప్రత్యేక చరిత్ర కలిగిన తండా. ఎత్తైన కొండల మధ్య పారే సెల యేరుల మధ్య పచ్చని పంటలతో కళకళలాడుతూ గిరిజన తండా పార్లమెంట్ వ్యవస్థ ఏర్పడిన నుండి ప్రజా ప్రతి నిధులు ఎన్నికల వాగ్దానాల కోసం వాళ్ళ ఓట్లను వినియోగించుకోవడమే తప్ప వాళ్లకు ఎటువంటి అభివృద్ధి నోచు కోలేదు. వారి యొక్క జీవన విధానం కేవలం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుంది.

వారికి ప్రపంచ నాగరికత తెలియదు అటువంటి గిరిజన వాసాలకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగి నట్లయితే రోడ్డు సౌకర్యాలు లేవు, గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి దాదాపు 25 కిలోమీటర్ల దూరం వెళ్లవలసిందే హాస్పిటల్ కానీ రేషన్ షాప్ కానీ ఏవి వాళ్లకు ఉండవు.వారి యొక్క జీవన విధానం చాలా గడ్డుకాలంగా గడుస్తుంది అక్కడ పండించేటువంటి రైతులు పత్తి వరి జొన్న వాటిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన వారి యొక్క తలరాతను మార్చలేదు ఇప్పటికైనా దయచేసి వారి యొక్క జీవితాలను ప్రభుత్వం గుర్తించి అసైన్మెంట్ భూములను పట్టా చేయవలసిందిగా గిరిజన ప్రజలు కోరుకుంటున్నారు.

## త్వరగా పనులు చేపట్టి సమస్యలు పరిష్కరించాలి

**వివేకానంద డివిజన్‌లో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి పర్యటించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**



టైమ్స్ ఆఫ్ వార్త కూకట్ పల్లి

జెడ్ సి ని కలిసి పలు సమస్యలు వివరించగా స్పందించి, డివిజన్లో పర్యటించి మాధవరం కాలనీ కల్వర్టు అప్రోచ్ రోడ్ , వడ్డేపల్లి ఎంక్లేవ్ దగ్గర సెంట్రల్ మీడియంలో మొక్కలు నాటడం, పలు సిసి రోడ్స్, బోనాల సందర్భంగా చిత్తారమ్మ గుడి లోని పలు పనులు చేపట్టాలని అలాగే వాటర్ స్టాగ్నెంట్ పాయింట్స్ అయినా దీనందు కాలనీ వంతెన, ఈనాడు కాలనీ వివేకానంద నగర్ కాలనీలోని అనుపమ బ్యాక్ సైడ్ రోడ్ సందర్శించి అతి త్వరగా పనులు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని అలాగే మంజూరైన పనులను కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అన్ని శాఖల అధికారులు, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కిరణ్ కుమార్ గుప్తాను పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కిరణ్ కుమార్ గుప్తా తండ్రి అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కోఆర్డినేటర్ సతీష్ అరోరా యలజాల యాదగిరి , పాతూరి గోపి, బాబా తదితరులు పాల్గొన్నారు..

## ఆర్థిక సాయం అందజేసిన కానిస్టేబులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మెట్టు ప్రవీణ్ కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన కానిస్టేబులు రూ.4000లు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక సాయం అందజేసిన వారిలో కానిస్టేబులు పంగ ఎల్లారెడ్డి, పెంజర్ల శ్రావణ్ రెడ్డి, బండి రంజిత్ గౌడ్ ఈ యొక్కఆర్థిక సహాయం అందజేశారు.

## ఇకపై సింగిల్‌గానే ఉంటా

మాజీ మిస్ యూనివర్స్, సీనియర్ నటి సుష్మిత సేన్ ప్రస్తుతం తాను సింగిల్ గా ఉన్నానని చెప్పింది. ఇప్పటికే పలువురితో డేటింగ్ చేసిన ఈ బ్యూటీ తాజాగా మాట్లాడుతూ తాను ప్రస్తుతం సింగిల్ గా ఉన్నానని, ఇకపై కూడా సింగిల్‌గానే ఉంటానని స్పష్టం చేసింది. తనకు ప్రేమ, పెళ్లిపై ఆసక్తిలేదని పేర్కొంది సుష్మిత. గతంలో ఐదేళ్ల పాటు ఒకరితో ప్రేమలో ఉన్నానని, ఇప్పుడైతే అలాంటి ఆలోచనలు లేవని స్పష్టం చేసింది. ఇకపై కూడా తన స్నేహితులు, కుటుంబ సభ్యుల్ని ప్రేమిస్తూ గడిపేస్తానని స్పష్టం చేసింది. ఈమధ్యనే తాను పెళ్లి చేసుకుంటానని ప్రకటన చేసింది ఆమె. ఇంతలోనే ఆమె మనసు మారినట్లు ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది కాస్త కఠినంగా, గందరగోళంగా అనిపిస్తోంది. కానీ ఎప్పటికైనా పెళ్లి చేసుకుంటానని మొన్నామధ్య చెప్పిన సుష్మిత, ఇప్పుడు మాత్రం తాను పెళ్లికి శాశ్వతంగా దూరం అనే అర్థం వచ్చేలా మాట్లాడింది. ప్రస్తుతం ఈమె వయసు 49 ఏళ్లు.

## ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని పరామర్శించిన శ్రేయోభిలాషులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఇటీవల అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న అనంతరం తన స్వగృహానికి చేరుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని మంగళవారం కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త చాతిరి మధుసాగర్, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి శ్రేయోభిలాషులు అంబటి లోహిత్, కృష్ణ సాగర్ లు కలుసుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,అతి త్వరలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టాలని వారు ఆకాంక్షించారు.

## ఇబ్రహీంపేట్ గ్రామాన్ని సందర్శించిన బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామాన్ని మంగళవారం బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ సందర్శించి పలు పనులను పరిశీలించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యుపిఎస్ పాఠశాల, అంగన్వాడి పాఠశాల, ప్రైమరీ హెల్త్ సెంటర్, గ్రామ పంచాయతీ, ప్లాంటింగ్ ప్లాంట్, పనితీరులను పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. పలు సూచనలు, సలహాలు అందించారు. అధికారులు సమయపాలన పాటిస్తూ, స్వచ్ఛందంగా సేవలు అందించి, గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. లేనియెడల శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారితో పాటు ఆయా పాఠశాలల అధికారులు, తదితరులున్నారు.

## చెక్కులిచ్చారు..

## జమ మరిచారు..

**జిపి కార్మికుల జీతాల జమలో అయోమయం...**

**ఇచ్చినట్లే ఇచ్చి నిలిపివేశారని కార్మికుల ఆందోళన...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామ పంచాయతీ ఉద్యోగులకు జీతాలు లేక ఆరు నెలలు కావొస్తున్నా ప్రభుత్వం బకాయిలను చెల్లించకపోవడంతో సమ్మెబాట పట్టారు కార్మికులు. జీతాల కోసం నిరసనలు చేపట్టగా ప్రభుత్వం కొంత మొత్తాన్ని ట్రెజరీలలో జమ చేసింది. పంచాయతీ ఉద్యోగులకు, కార్మికులకు అధికారులు కంటి తడుపు చర్యగా ఒకటి రెండు నెలల జీతాల చెల్లింపు కోసం వారికి చెక్కులు జారీ చేశారు. కొండంత ఆశతో పంచాయతీ ఉద్యోగులు తమకు అధికారులిచ్చిన చెక్కులను బోధన్ సబ్ ట్రెజరరీ కార్యాలయంలో జమ చేశారు. చెక్కులు జమ చేసిన రోజే తమ తమ ఖాతాలకు చేరాల్సిన జీతాలు వారం రోజులు గడిచినా ఇంతవరకు జమకాలేదు. కారణం అడిగితే ఎలాంటి సమాధానం రావడంలేదని పంచాయతీ ఉద్యోగులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా వున్నాయి...బోధన్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి గత ఆరు నెలలుగా జీతాలు చెల్లించలేదు. దీంతో జీతాల కొసం పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు ఆందోళన బాట పట్టగా విషయం ప్రభుత్వ దృష్టికి ,స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్ళారు. దీంతో ప్రభుత్వం బోధన్ డివిజన్ పరిధిలోని ఉద్యోగులకు,కార్మికులకు ఈ నెల 17వ తేదీన రూ.70 లక్షల 49వేలను బోధన్ సబ్ ట్రెజరరీ కార్యాలయంలో జమ చేశారు. దీనిలో ఎడపల్లి మండలానికి 14లక్షల 72వేల 500 రూపాయలు జమచేశారు. దీంతో పంచాయతీ అధికారులు సిబ్బందికి , ఉద్యోగులకు ఒకటి, రెండు నెలల జీతాలు చెల్లించడానికి ఈ నెల 18 న చెక్కులు జారీ చేశారు. చెక్కులు తీసుకున్న సిబ్బంది, ఉద్యోగులు వాటిని బోధన్ సభ్ ట్రెజరరీ కార్యాలయంలో జమచేశారు. చెక్కులు జమైన 24 గంటలలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది ఖాతాలలో జమ కావలసిన డబ్బులు వారం రోజులు గడిచినా ఇంత వరకు జమ కాలేదు. ఇదేంటని ట్రెజరరీ అధికారులను అడిగితే వారు ఎలాంటి సమాధానం రాలేదని అంటున్నారని పంచాయతీ సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర శాఖల ఉద్యోగులకు ప్రతీ నెల 1వ తారీఖున జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం తమ లాంటి చిన్న ఉద్యోగులకు ఆరు నెలలకు ఒక సారి కూడా జీతాలు ఇవ్వడంలేదని పంచాయతీ సిబ్బంది , ఉద్యోగులు వాపోతున్నారు. ఒకటవ తారీఖునే ఉద్యోగులకు జీతాలిస్తున్నట్టు చెపుతున్న ప్రభుత్వం తమ కెందుకు ఇవ్వడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ట్రెజరీలో డబ్బులు జమ అయినా చెక్కులు ఇచ్చినా తమ ఖాతాలలో డబ్బులు ఎందుకు జమ చేయడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ చేతికి డబ్బులిచ్చినట్లే ఇచ్చి నిలిపివేశారని జిపి సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.

## స్మితా సబర్వాల్ ఐఏఎస్‌ను సర్వీస్ నుంచి తక్షణమే భర్తరఫ్ చేయాలి

**దివ్యాంగుల మనోభావాలను దెబ్బతీసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



దివ్యాంగులకు అఖిల భారత సర్వీస్ ఉద్యోగాలలో ఉన్న రిజర్వేషన్ తీసివేయాలన్న వివక్షపూరిత వ్యాఖ్యలు అర్థరహితమని ఇటువంటి వ్యాఖ్యలు వల్ల దివ్యాంగుల మనోభావాలు దెబ్బతింటాయని భాధ్యత కలిగిన ఒక ఐఏఎస్ అధికారిణి భావ ప్రకటన స్వేచ్ఛా ముసుగులో ఇలా వ్యాఖ్యలు చేయటం అమానవీయం అని విద్యావేత్త,దళిత మేధావుల ఫోరం బాధ్యులు యంగల అమరయ్య అన్నారు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడుతూ అనేక దేశాలలో సివిల్ సర్వీస్ ఉద్యోగాలలో దివ్యాంగులకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఆధారంగా భారతదేశం కూడా దివ్యాం గులకు 4% రిజర్వేషన్ ను ఆర్టికల్ 16 ద్వారా వారిపట్ల వివక్ష లేకుండా కల్పించిన సమానత్వపు హక్కు అని,2016 లో భారత రాజ్యాంగ సవరణ ద్వారా అంగవైకల్యం ఉన్న వారికి కేంద్ర సర్వీస్ లో రిజర్వేషన్ కల్పించారన్నారు.భారత అత్యున్నత సర్వీసులైన ఇండియన్ సివిల్ సర్వీసు లో దివ్యాంగుల కోటాను రద్దు చేయాలంటూ ప్రముఖ ఐఏఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ ఐఏఎస్ చేసిన వ్యాఖ్యలు శోచనీయం,ఒక బాధ్యతాయుతమైన ఐఏఎస్ అధికారిణిగా ఉన్న ఆమె వ్యక్తి ఇటువంటి వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. గతంలో పలు సేవా కార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొని మంచి ఐఏఎస్ అధికారిణి గా పేరు ప్రఖ్యాతులు సాధించుకున్న స్మిత సబర్వాల్ ఐఏఎస్ అధికారిణి తన వ్యాఖ్యలతో తనకున్న అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని అన్నారు.భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను ఎలాగా ప్రశ్నిస్తారంటూ దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్ ఐఏఎస్ ను తక్షణమే ఆమె విధుల నుండి తొలగించి ఆమె పైన విచారణ చేపట్టాలని అయన డిమాండ్ చేస్తున్నారు, రిజర్వేషన్ల పట్ల సరైన అవగాహన లేని వ్యక్తిని ఐఏఎస్ కు ఏ విధంగా ఎంపిక చేశారు అంటూ ఆయన ప్రశ్నించారు.

## ఆర్పీలు (రిసోర్స్ పర్సన్స్)కు ఇస్తున్న మాదిరే తమకు సమాన వేతనం ఇవ్వాలి.. సమస్యను పరిష్కరించండి..



బండి రమేష్ కు వినతి పత్రం అందించిన మహిళా పొదుపు సంఘాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జిహెచ్ఎంసిలో ఆర్పీలు (రిసోర్స్ పర్సన్స్) కు ఇస్తున్న మాదిరే తమకు సమాన వేతనం ఇవ్వాలని కూకట్పల్లి మహిళా పొదుపు సంఘాల నాయకురాళ్లు డిమాండ్ చేశారు ఈ మేరకు మంగళ వారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, బండి రమేష్ ని బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు తాము ఇరవై సంవత్సరాలుగా పొదుపు సంఘాలను నడిపిస్తున్నామని కానీ మాకు ఎలాంటి వేతనం లభించడం లేదని వారు పేర్కొన్నారు మహిళా గ్రూపులు నడిపించడంలో తలెత్తుతున్న సమస్యలను రమేష్ కి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన మహిళా సంఘాల సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు వీలైనంత త్వరగా కృషి చేస్తానన్నారు నాయకులు లక్ష్మయ్య రాజశేఖర్ యాదగిరి పుష్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## దాడికి కారణమైన కెఎల్ఎం యూనివర్సిటీ యాజమాన్యంపై హత్యాయత్నం కేస్ నమోదు చెయ్యండి

**సురారం పోలీస్ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్ కి సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం**

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గత వారం గాజులరామరం డివిజన్ లాలసాహెబ్ గూడకు చెందిన దారం పద్మావతి కుమారుడు దారం నర్సింగరావు పై కెఎల్ఎం యూనివర్సిటీ సిబ్బంది దాడి చేసి తీవ్ర గాయాలు పాలవడం జరిగింది. ఈ సందర్భంగా నిందితులు మా యాజమాన్యం మిమ్మల్ని చంపి పేగులు మెడలో వేసుకోమన్నది అన్నారని పోలీస్ స్టేషన్లో, వీడియో లో సాక్షాత్తూ దారం పద్మావతి చెప్పిందని కానీ పోలీస్ వారు కేవలం సిబ్బంది పై బెయిలబుల్ కేస్ వేసి యాజమాన్యం పై ఎలాంటి కేస్ నమోదు చేయకపోవడం దురదృష్టకరమని కావున యాజమాన్యం,సిబ్బంది పై హత్యాయత్నం కింద కేస్ నమోదు చెయ్యాలని నేడు సురారం పోలీస్ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్ కి సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కేవలం భూమికి సంబంధించి ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోదు వల్ల నిందితులకు ఎలాంటి ఇబ్బంది లేదని కావున హత్యాయత్నం కింద కేస్ నమోదు చేస్తే భవిష్యత్తులో మరెవరూ ప్రజల పైన దాడి చేయరని,కేవలం చిన్న చిన్న కేసులు ఉండటం వల్ల కబ్జాదారులు భయపడటం లేదని,గత ప్రభుత్వంలో, ఈ ప్రభుత్వంలో కూడా పేద ప్రజల కు న్యాయం జరగట్లేదని ఇప్పటికైనా పోలీస్ అధికారులు నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ నాయకులు చంద్రమోహన్, బాలయ్య,సురేష్ పాల్గొన్నారు...

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-07-2024


## సైబర్ నేరాలపై అవగాహన

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ వెంకట్ రాములు

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ వెంకట్ రాములు అన్నారు. మంగళవారం క్రాస్ రోడ్ వద్ద ప్రజలకు సైబర్ నేరాలు మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కల్పించారు. అనుచిత ఫోన్ కాల్స్ ను మెసేజ్లను నమ్మి మోసపోవద్దని గుర్తు తెలియని వ్యక్తులు పంపే వాట్సాప్ లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ గుండగానిఎల్లయ్య గౌడ్, రవీందర్, హెూంగార్డ్స్ వీరు నాయక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మత్స్యశాఖ

## నూతన అధికారిని కలిసిన సారంగపాణి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా మత్స్యశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగమణిని మంగళవారం వరంగల్ జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ గుడిబోయిన సారంగపాణి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని మత్స్యకారుల అభివృద్ధికి, వృత్తిపరంగా వారికున్న ఇబ్బందులను గుర్తించి, సమస్య ల పరిష్కారానికి కృషి చేయాలని సారంగపాణి కోరారు.

## దొంగతనాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసిన హయత్ నగర్ పోలీసులు.**

**హయత్ నగర్ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ టీంను అభినందించిన డిసిపి సిహెచ్.ప్రవీణ్ కుమార్.**

**అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించండి**

**నిందితుడి నుండి 23 తులాల బంగారు ఆభరణాలు, రూ. 2లక్షల నగదు స్వాధీనం**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



విలాసాలకు అలవాటు పడి వరుస చోరీలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న నేరస్తుడిని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. రామకృష్ణ బృందం మంగళవారం అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు ఏర్పాటుచేసి ఎల్బీనగర్ జోన్ డిసిపి సిహెచ్. ప్రవీణ్ కుమార్,వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. రామకృష్ణతో కలసి పూర్తి వివరాలను వెల్లడించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లాకు చెందిన షేక్ అజీజ్,ఈస్ట్ గోదావరి కొంకపల్లి గ్రామానికి చెందిన పత్తివాడ లోవరాజు ఇద్దరు సాధారణ నేరస్తులని,2008 సంవత్సరం నుండి 2023 వరకు షేక్ అజీజ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో వరుసగా ఇంటి దొంగతనాలకు పాల్పడి 50 కేసుల్లో అరెస్టు కావడం జరిగిందని.విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో పదేపదే చోరీలకు పాల్పడుతున్నారు.నేరస్తులు తమ స్వస్థలం నుండి కారులో హైదరాబాదుకు వచ్చి నగర శివారు ప్రాంతాలను టార్గెట్ చేసుకొని ఇంటికి తాళం వేసి ఉన్న ఇళ్లను పరిశీలించి అనంతరం తమ వాహనాన్ని టార్గెట్ చేసుకున్న కాలనీకి దూరంగా నిలిపి మెయిన్ డోర్ ను ఇనుపరాడుతూ బద్దలు కొట్టి బంగారు ఆభరణాలు నగదు విలువైన వస్తువులను దొంగిలించి ఆ వస్తువులను తమ స్వస్థలంలో అమ్మకానికి పెట్టడం లేదా తాకట్టు పెట్టడం చేసి వచ్చిన డబ్బులతో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఈ క్రమంలో గత నెల జూలై 27న హయత్ నగర్ కు చెందిన ఓ కుటుంబం తమ బంధువు చనిపోవడంతో అంత్యక్రియల కోసం వారు ఊరికి వెళ్లడం జరిగింది. దొంగతనం చేయడా నికి తమ టయోటా గ్లాంజా (ఏపీ 39 ఎం జెడ్ 3876) కారులో హయత్ నగర్ చేరుకున్న సదరు నిందితులకు తాళం వేసి ఉన్న ఆ ఇల్లు కంటపడింది.దీంతో తమ పథకానికి పదును పెట్టిన నిందితులు అక్కడకు చేరుకొని లోవర్ రాజు కారులో ఉండి పరిసరాలను గమనిస్తుండగా, మరో నిందితుడు షేక్ అజీజ్ ఇనుపరాడుతో ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి రెండు పొడవాటి గొలుసులు, ఆరు చిన్న గొలుసులు, నల్లపూసల గొలుసులు, బ్రాస్లెట్, రెండు జతల చెవి పోగులు,రెండు జతల మతులు, కాసుల పేరుతో పాటుగా బీరువాలో 10 ఉంగరాలను దొంగిలించి అక్కడనుండి పరారయ్యారు. ఈ క్రమంలో మంగళవారం హయత్ నగర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. రామకృష్ణ తన సిబ్బందితో విజయవాడ జాతీయ రహదారి పెద్ద అంబర్పేట్ ఓ ఆర్ ఆర్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా సదరు నిందితుడు షేక్ అజీజ్ పట్టుబడ్డాడు.నిందితుడిని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించి తమదైన శైలిలో విచారించగా హయత్ నగర్



పిఎస్ పరిధిలో (3) పెనమలూరు పిఎస్ పరిధిలో (7) నిజామాబాద్ రూరల్ పిఎస్, కొయ్యల గూడెం పీఎస్ పరిధిలో చోరీలకు పాల్పడినట్టుగా పోలీసుల విచారణలో అంగీకరి చాడు. చోరీ కేసుల్లో దొంగిలించిన 23 తులాల బంగారు ఆభరణాలు, రెండు లక్షల రూపాయల నగదు, కెనాన్ కెమెరా, మొబైల్ ఫోన్, టయోటా గ్లాంజా కారును నిందితుడి నుండి స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు డిసిపి ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరస్తుడిని అరెస్టు చేసిన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి రామకృష్ణను, ఆయన టీం సభ్యులు ఎస్ఐపి. వెంకటరెడ్డి,ఏ ఎస్ ఐ.పెంటా రెడ్డి, పిసీలు ఉపేందర్,మహేష్,శ్రీకాంత్, సతీష్, గోపి, నాగార్జున, హర్షవర్ధన్ రెడ్డి, లింగారెడ్డి, హెూంగార్డులు శ్రీనివాస్ రెడ్డి నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపినందుకు డిసిపి వారిని అభినందించి రివార్డు అందజేశారు. నేరాల నియంత్రణకు పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని, దొంగతనాల నివారణకు ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఎనిమిది రోజులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 31వ తేదీ వరకు (8) రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన బిఏసి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్లు, బిఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి టి.హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుంచి మహేశ్వర్ రెడ్డి, సిపిఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి బలాలలు హాజరయ్యారు. ఈ సమావేశా లను ఎనిమిది రోజుల పాటు ఈ నెలాఖరు వరకు నిర్వహించాలని నిర్ణయించారు. బుధవారం రైతు రుణమాఫీపై చర్చ, 25వ తేదీన రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు ఉదయమే బడ్జెట్కు కేబినెట్ ఆమోదం తెలుపనుంది. అనంతరం డిప్యూటీ సిఎం, ఆర్థిక మంత్రి భట్టి బడ్జెట్ను సభలో ప్రవేశపెడతారు. ఆదివారం మాత్రం సభకు సెలవు దినంగా ప్రకటించారు. 31వ తేదీన బడ్జెట్కు శాసనసభ ఆమోదం తెలుపనుంది. కాగా, ఈ సమావేశాల్లో స్కిల్ యూనివర్సిటీ బిల్లును కూడా తీసుకువచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది. అలాగే జాబ్ క్యాలండర్, రైతు భరోసా విధి, విధానాలు, రేషన్ కార్డు విధి, విధానాలపై శాసనసభలో ప్రకటించే చేసే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

## ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు



**భువనగిరి అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్**

టైమ్స్ ఆప్ వార్త - యాదాద్రి



టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు విశేషంగా కృషి చేయడంతో టిఆర్ఎస్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ందని ఆయన వివరించారు. అంతేగాక చామల కిరణ్ కుమార్ రెడ్డి గ్రామీణ స్థాయి నుండి అంచలంచెలుగా ఎన్ఎస్యుఐ, యువజన కాంగ్రెస్ నాయకులుగా విశేషంగా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకుడిగా ఎదిగారని ప్రమోద్ కుమార్ వివరించారు. అధిష్టానం పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు విశేషంగా ఆయన విజయం కోసం కృషి చేశారని గుర్తు చేసారు, అందుకు గాను భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్రం నుంచి రావలసిన నిధులు మంజూరు చేయించి కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎందరికో పార్లమెంట్ సభ్యులుగా చేసిన ఘన చరిత్ర కలిగి ఉందని, ఇప్పటికైనా భారీ మెజార్టీతో విజయం సాధించిన కిరణ్ కుమార్ రెడ్డి కేంద్రం నుంచి నియోజకవర్గ అభివృద్ధి కోసం రావాల్సిన నిధులను, ఎంఎంటీఎస్, ప్రమాదాల నివారణ కోసం జాతీయ రహదారులపై అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం, భువనగిరికి టూరిజం హబ్ గా ఏర్పాటు చేసేందుకు ఉద్యమస్పూర్తితో కృషి చేస్తారన్న ఆశాభవాన్ని ప్రమోద్ కుమార్ వ్యక్తపరిచారు. యువ నాయకుడుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం అతనికి ఎంపీ స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో ఉన్న యువత అభ్యున్నతి కోసం ఆయన కృషి చేస్తారని ఆశాభావం వ్యక్త పరిచారు. అంతేగాక పద్మావతి, కోణార్క్, ఎల్ టిటి, రైళ్లను భువనగిరి రైల్వేస్టేషన్లో ఆపేందుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామాల కిరణ్ కుమార్ రెడ్డి కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారని ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రత్న రాజశేఖర్ వార్డుముఖ్యులు పిన్నింటి బలరాం రెడ్డి నాయకులు మక్సుద్, యువజన నాయకులు బట్టుపల్లి సందీప్ , మోహన్ నాయక్ రాజు నాయక్, బుచ్చి రాముల నాయక్, శివ వారాల శేఖర్ రెడ్డి, సర్వేశం ,పాలడుగు శేఖర్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యాలకు నిలయంగా మారిన

## అర్బన్ రెసిడెన్షియల్ భువనగిరి పాఠశాల

**చిన్న చిన్న గదుల్లో విద్యాబోధన. అందులోనే హాస్టల్**

**పాఠశాలలు తెరిచి రెండు నెలలు..**

**పౌష్టిక ఆహారం,కోడిగుడ్లు ఇచ్చే వార్డెన్ లేడు?**

**మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం లేదు?**

**చాలీచాలని వసతులతో ప్రైవేట్ పాఠశాల భవనంలో కొనసాగుతున్న అర్బన్ పాఠశాల.**

**కలెక్టర్ గారు అర్బన్ పాఠశాలను సందర్శించి అసౌకర్యాలను పరిష్కరించండి?**

**శిక్షితులైన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యాబోధన జరగటం లేదు**


**కాంగ్రెస్ నాయకులు తంగళ్ల పల్లి రవికుమార్**





టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి

గ్రామీణ.. సెమీ అర్బన్ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, నగరాల మధ్య విద్యాబోధనలలో నెలకొని ఉన్న అంతరాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం సెమీ అర్బన్ పిల్లలకు మెరుగైన కార్పొరేట్ స్థాయి విద్యా బోధన అందించేందుకు, వారిలో మెరుగైన విద్య అవకాశాలు కల్పన కోసం అర్బన్ పాఠశాలలను ఏర్పాటు చేసింది. అదేవిధంగా వివిధ జిల్లాలలో తల్లి దండ్రులులేని అనాధ పిల్లల డ్రాప్ అవుట్ పిల్లలు, మధ్యలో స్కూళ్లకు వెళ్లడం మానేసిన పిల్లలను బడిబాట సందర్భంగా గుర్తించిన పిల్లలను సెమీ అర్బన్, అర్బన్ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు కార్పొట్ స్థాయిలో పొందట కష్టతరమౌతున్న తరుణాన భువనగిరి లో కేవలం 6,7,8 తరగతుల విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి సెమీ అర్బన్ పాఠశాలను భువనగిరి పట్టణ కేంద్రంలోని ఆర్ బి నగర్ లోని ప్రైవేట్ పాఠశాలలను అద్దెపై తీసుకొని ప్రారంభించింది.అయితే పిల్లల మాలిసికం ఉల్లాసం కోసం క్రీడా మైదానం లేని పాఠశాలలో అర్బన్ పాఠశాల కొనసాగుతుందని తంగళ్ళపల్లి రవి ఆరోపించారు. అంతేగాక ప్రభుత్వ నియమ నిబంధన మేరకు సెమీ అర్బన్ పాఠశాలను విద్యాభ్యసిస్తున్న విద్యార్థుల కోసం మెరుగైన మౌలిక సదుపాయాలు కలిగిఉన్న భవనములో ఏర్పాటు చేయాల్సిన పాఠశాలను గతంలో పాఠశాల నడవక మూతపడ్డ పాత పాఠశాల భవనాలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ ఆవేదన వ్యక్తపరిచారు.అంతేగాక వ్యక్తిత్వ వికాసం అనేది పిల్లలు అభ్యసిస్తున్న విద్యలో అంతర్భాగం అని అన్నారు. అంతేగాక పిల్లలలో స్వీయ అవగాహన భావోద్వేగ మేధస్సు, కమ్యూనికేషన్ నైపుణ్యం, సామాజిక నైపుణ్యం పిల్లలకు ఉపాధ్యాయులు నేర్పించాల్సి ఉంది. అంతేగాక క్యారెక్టర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ల ద్వారా వారి జీవితాలలో ఉపయోగపడే విధంగా విద్యను అందించాల్సినటువంటి దృఢ సంకల్పం కలిగిన ఉపాధ్యాయులు అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలో విద్యార్థులతో పాటు నివసించాల్సి ఉంటుంది. కానీ ఉపాధ్యాయులు పిల్లలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూ ప్రకారం పిల్లలకు సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది, కానీ విద్యార్థులు అనేక ఇబ్బందుల మధ్య ఉంటున్నట్లు ఆరోపించినట్లు తెలిపారు, అంతేగాక పాఠశాల విద్యార్థులు తెలిపిన ప్రకారం నీళ్ల వ్యవస్థ సరిగలేదని, ప్రస్తుతం ఉన్న 86 మంది విద్యార్థులకు సరిపడే బాత్ రూంలు, మరుగుదొడ్లు లేవని ఆరోపించారని ఆయన తెలిపారు. తమ బట్టలను తామే ఉతికేసుకుంటున్నామని పిల్లలు వివరించారు. అన్నంలో పురుగులు వస్తున్నాయని, పౌష్టికాహారం పెంపొందించేందుకు ఇస్తున్న గుడాలలో పురుగులు ఉంటున్నాయని పిల్లలు ఉత్త కంఠంతో ఆరోపించారు, అంతేగాక తరగతి గదుల్లో బ్లాక్ బోర్డులు కూడా సరిగా లేవని ఆవేదన వ్యక్తపరిచారు. ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా విద్యార్థులలో సీజనల్ వ్యాధులు ప్రబలకొండ చర్యలు చేపటం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా 2017 లో ఏర్పాటుచేసిన ఈపాఠశాలలో నెలకొని ఉన్న సౌకర్యాలు నివారణ కోసం జిల్లా విద్యాధికారి సంబంధిత అధికారులు సత్కారం సందర్శించి పిల్లలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ జిల్లా నాయకులు కదారి వెంకటేష్, వినోద్, నాగులు, ఇతర స్వచ్ఛంద సేవ పరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-07-2024


# ప్రభుత్వం వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

**ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్**





టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజేష్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఖమ్మం-వరంగల్ 563 జాతీయ రహదారిపై భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి శ్రేణులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి, వికలాంగుల పెన్షన్ పెంపుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వస్తే మరుసటి నెల నుంచే వృద్ధులు, వితంతువులు, గీతా కార్మికులు, బీడీ కార్మికుల పెన్షన్ రూ.4000 వేలకు, వికలాంగుల పింఛన్ రూ.6000 లకు పెంచుతామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి పింఛన్ దారుల ఓట్లతో గద్దెనెక్కి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, పింఛన్దారులకు ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వికలాంగులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరిస్తోందన్నారు. అధికారంలోకొస్తే ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, వికలాంగులను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ 2016 చట్టంను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను గుర్తించి, వెంటనే బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, అర్హులైన వికలాంగుల అందరికీ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వికలాంగుల సంక్షేమానికి రూ.3000వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించి, రాష్ట్రంలో అర్హులైన వికలాంగులందరికీ ఐదు లక్షల వరకు షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని అన్నారు. నూతన జిల్లా కేంద్రాల్లోనూ వికలాంగులకు హాస్టల్లు నిర్మించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వికలాంగుల సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు, సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు జెట్టబోయిన శ్రీనివాస్, రాయపర్తి మండల అధ్యక్షుడు ఇస్లావత్ బాలకృష్ణ, నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి రాజన్న, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మోసర్ల లింగారెడ్డి, మునుగోడు మండల ఉపాధ్యక్షులు వంటెపాక ముత్తయ్య, చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోకుల శేఖర్ రెడ్డి, మంచాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేను అగ్నిపర్వతంలా ఉన్నాను

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తాను అగ్నిపర్వతంలా ఉన్నానని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశమైంది. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ నేపథ్యంలో శాసనభలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. మండలిలో బీఆర్ఎస్ పక్షనేతగా మధుసూదనాచారిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్షతోనే నా కుమార్తెను జైలులోపెట్టారట్టాని ఆరోపించారు. సొంత బిడ్డ జైలులో ఉంటే కన్నతండ్రిగా బాధ ఉండదా? అంటూ ప్రశ్నించారు. క్లిష్ట పరిస్థితులు ఏమీ లేని.. ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లో తెలంగాణను సాధించామని స్పష్టం చేశారు. నలుగురు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా? అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎమ్మెల్యే బాగా ఎదుగుతారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు సాధించలేకపోయిందని.. పాలనపై దృష్టి పెట్టకుండా అభాసుపాలు చేసే పనిలోనే ఉన్నారని విమర్శించారు. శాంతిభద్రతలు ఎందుకు అదుపుతప్పుతున్నాయని నిలదీశారు. ఎక్కడో ఉన్న వారిని నేతలను చేస్తే పదవులు వచ్చాక పార్టీని వీడుతున్నారని.. పార్టీ వదిలి వెళ్లేవారిని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు.

## 48,20,512 కోట్లతో పద్దు

(మొదటి పేజీ తరువాయి)..

జరుగుతుందని ఆర్థిక మంత్రి తమ ప్రసంగంలో తెలిపారు.

### చిన్న వ్యాపారాలకు రూ 20 లక్షల సాయం

దేశంలో ఉపాధి అవకాశాల పెంపుదలలో భాగంగా చిన్న, మధ్యతరహా వ్యాపారులకు రూ 20 లక్షల స్వల్ప రుణాలను అందిస్తారు. దేశంలో 12 ఇండస్ట్రీయల్ పార్క్ల ఏర్పాటు జరుగుతుంది. అంతరిక్ష రంగానికి సంబంధించి రూ 1000 కోట్ల వెంచర్ క్యాపిటల్ కల్పిస్తారని ఆర్థిక మంత్రి తెలిపారు. మధ్యతరగతి వర్గానికి స్టాండర్డ్ డిడక్షన్ను పెంచారు. ఏడాదిలో ఉద్యోగి పొందే మొత్తం వేతనాలను లెక్కచూసుకుని వారికి ఈ నికర తగ్గింపు ఉంటుంది. నూతన ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వారికి టాక్స్స్లాబ్ పెంచారు.

### విద్యార్థులకు సబ్సిడీ రుణాలు

విద్యార్థులు తమ నైపుణ్యాభివృద్ధిని పెంచుకునేందుకు బడ్జెట్లో కేటాయింపులు జరిగాయి. ఇందులో భాగంగా దీనికోసం ఓ ప్రత్యేక కార్యక్రమం తీసుకువస్తారు. విద్యార్థులకు ఇంటర్న్షిప్, సబ్సిడీ రుణాలు, కల్పించడం ద్వారా వారి ఉన్నత విద్యావకాశాలు ఇనుమడింపచేస్తారని ఆర్థిక మంత్రి తెలిపారు.

### అంచనా కన్నా తగ్గిన ద్రవ్యోల్బణం..

ఈసారి 4.9 శాతం ఈసారి దేశ ద్రవ్యోల్బణం 4.9 శాతానికి కుదించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. పటిష్ట పన్నుల వసూళ్లు, ఆర్బిఐ నుంచి ఊహించిన దాని కన్నా ఎక్కువ డివిడెండ్ చెల్లింపులతో ఆశాజనక పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ క్రమంలో జిడిపిలో ద్రవ్యోల్బణం స్థాయి ఇంతకు ముందు ఫిబ్రవరిలో వెలువరించిన తాత్కాలిక బడ్జెట్లో అంచనా వేసిన 5.1 శాతం ద్రవ్యోల్బణం స్థాయిని ఇప్పుడు 4.9 శాతానికి తగ్గించగలిగామని బడ్జెట్లో మంత్రి తెలిపారు.

### ప్రధానమంత్రి ప్యాకేజీ

నూతన ఉద్యోగులకు మూడు రకాల ప్రోత్సాహకాలు బడ్జెట్లో పొందుపరి చారు. సంఘటిత రంగంలోకి ప్రవేశించగానే ఒక నెల వేతనం మూడు వా యిదాల్లో ప్రత్యక్ష నగదు బదిలీ కింద గరిష్టంగా రూ.15వేలు ప్రభుత్వమే చెల్లిస్తుంది.జీతం లక్ష లోపు వారు దీనికి అర్హులు. తద్వారా 2.10కోట్ల మం ది యువతకు లబ్ధి చేకూరనున్నది. అదనంగా ఉద్యోగాలు కల్పించిన యా జమాన్యాలను ప్రొత్సహించేందుకు 2సంవత్సరాల పాటు రూ.3000 వర కు ఇపిఎఫ్ఓ కంట్రిబ్యూషన్ రియింబర్స్మెంట్. మహిళా ఉద్యోగులకు హా స్టళ్లు, శిశు సంరక్షణ కేంద్రాలు. 20లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ.

### వేతన జీవులకు రూ.17,500 ఆదా

బడ్జెట్లో వేతన జీవులకు కాస్త ఊరట కల్పిం చారు.పన్ను విధానంలో కాస్త మార్పు చేశా రు. స్టాం డర్డ్ డిడక్షన్ను రూ.50వేల నుంచి రూ. 75వేలకు పెంచారు. దీన్ని 50% పెం చడం వల్ల రూ.17,500 వరకు పన్ను ఆదా చేసుకోవచ్చునని ఆర్థికమంత్రి తెలి పారు. ఎప్పటి లాగే కొత్త పన్ను విధానంలో రూ. 3లక్షల వరకు ట్యాక్స్ లేదు.

# కేంద్రం వివక్షపై అసెంబ్లీలో తీర్మానం

**లోక్సభలోనూ నిరసన చెప్తాం**

**ప్రతిపక్షాలు కలిసిరావాలి**

**కేంద్రమంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలి**

**బీజేపీ ఎంపీలు బానిసలుగా వ్యవహరించొద్దు**

**బడ్జెట్ కేటాయింపులపై ప్రజలకు వివరణ ఇవ్వాలి**

**కుర్చీ కాపాడుకోవడం కోసమే మోడీ క్విడ్ప్రోకో బడ్జెట్**

**వికసిత భారత్ బోగస్ :సీఎం రేవంత్రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని ముఖ్యమంత్రి ఏ రేవంత్రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ కేవలం తన కుర్చీని కాపాడుకొనేందుకు క్విడ్ ప్రోకోలో భాగంగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నిధులు కేటాయించారన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం తెలంగాణకు కూడా వర్తిస్తుందనే సోయిని మర్చిపోయారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రం పట్ల చూపిన వివక్షను ఎండగడుతూ బుధవారం జరిగే శాసనసభ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల తర్వాత స్పీకర్ అనుమతితో తీర్మానం ప్రవేశపెడతామన్నారు. దీనిపై చర్చించేందుకు ప్రతిపక్షాలు కలిసిరావాలని కోరారు. శాసనసభ ఆమోదం పొందిన తీర్మానం ప్రతిని ప్రభుత్వం తరపున కేంద్రానికి పంపుతామన్నారు. ఈ చర్చలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్షనేత కే చంద్రశేఖరరావు పాల్గొనాలని కోరారు. మంగళవారంనాడిక్కడి ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్బాబు, శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహా, దనసరి అనసూయ సీతక్క తదితరులతో కలిసి మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. దీనికి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రులు జీ కిషన్రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు మోడీకి బానిసలుగా వ్యవహరించొద్దని చెప్పారు. తెలంగాణపై ప్రధాని మోడీకి మొదటి నుంచి వ్యతిరేకత ఉన్నదనీ, రాష్ట్ర ఏర్పాటులో 'తల్లిని చంపి, బిడ్డను తీసారు' అంటూ అభ్యంతర వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. తాను, తన సహచర మంత్రివర్గం మూడుసార్లు ఢిల్లీకి వెళ్లి బడ్జెట్లో నిధుల కేటాయింపుపై ప్రధాని సహా కేంద్రమంత్రులకు వినతిపత్రాలు సమర్పించామని గుర్తుచేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఐఐఎం విద్యాసంస్థలు ఉన్నాయనీ, తెలంగాణకు కూడా ఇవ్వాలని ప్రధానికి లేఖ ఇస్తే, అది సాధ్యం కాదంటూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అధికారికంగా లేఖ రాసారని తెలిపారు. బడ్జెట్ మొత్తంలో 'తెలంగాణ' అనే పదాన్నే తొలగించారనీ, ఇంతకంటే వివక్ష ఇంకేం ఉందని అన్నారు. ఇలాంటి వివక్షల వల్లే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. మోడీ చెప్పే వికసిత భారత్, సబ్ కా సాత్-సబ్ కా వికాస్ ఒట్టి బోగస్ మాటలని విమర్శించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్కు నిధులు కేటాయించారనీ, అదే చట్టం తెలంగాణకు కూడా వర్తిస్తుందనే విషయాన్ని ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్లో మూసీ రివర్ ఫ్రంట్, రీజనల్ రింగ్ రోడ్, మెట్రోరైల్, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్, ఐటీఐఆర్ వంటి ప్రస్తావనలే లేవన్నారు. బీజేపీకి తెలంగాణ నుంచి ఓట్లు, సీట్లు మాత్రమే కావాలనీ, అభివృద్ధి అవసరం లేదన్నారు. రాష్ట్ర హక్కుల కోసం పార్లమెంట్లో కాంగ్రెస్ నిరసన తెలుపుతుందనీ, దీనిలో పార్టీలకు అతీతంగా రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా పాల్గొనాలని కోరారు. కేంద్రం ఉద్దేశ్యపూర్వకంగానే దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతున్నదనీ, దానికి వ్యతిరేకంగా తమిళనాడు, కర్నాటకతో పాటు కలిసొచ్చే రాష్ట్రాలన్నింటితో కలిపి ఉమ్మడి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీకి 38 శాతం ఓట్లు వేసి, ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే, కనీస కృతజ్ఞత చూపకుండా, కక్షపూరితంగా వ్యవహరించారని చెప్పారు. బడ్జెట్లో ఇతర రాష్ట్రాలకు ఎందుకు నిధులు ఇచ్చారని తాము అడగట్లేదనీ, తెలంగాణ హక్కుల్ని కోరుతూ, వివక్షను ప్రశ్నిస్తున్నామని వివరణ ఇచ్చారు. ఎన్డీఏ అంటే నాయుడు, నితీష్ డిపెండెంట్ అలయెన్స్ (ఎన్డీఏ) అని అర్థమైపోయిందని ఎద్దేవా చేశారు.

# సాయన్న వారసురాలు లాస్య నందిత మృతి బాధాకరం

**సాయన్న సామాన్య కుటుంబంలో జన్మించి**

**అంచలంచెలుగా ఎదిగారు**

**సాయన్న వారసురాలు లాస్య నందిత మృతి బాధాకరం**

**సాయన్న, లాస్య నందితలు మన మధ్య లేకపోయినా**

**ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు**

**లాస్య నందిత మృతిపై సిఎం రేవంత్ రెడ్డి**

**సంతాప తీర్మానం**

**నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోవడం బాధాకరం:**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్**

**అతి పిన్న వయసులోనే లాస్య నందిత ఎమ్మెల్యే**

**అయ్యారు: బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**సభ రేపటికి వాయిదా**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఆమె మృతికి సంతాపంగా సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సభ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగా, లాస్య నందిత మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సిఎం సహా అధికార, విపక్ష పార్టీల నేతలు ఈ సంతాప తీర్మానంపై మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సాయన్న అత్యంత సామాన్య కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగారని సిఎం రేవంత్ అన్నారు. ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలు చేసిన ఆయన ప్రజా జీవితంలోనే మరణించారని ఆయన గుర్తు చేశారు. సాయన్న వారసురాలిగా లాస్య నందితను ప్రజలు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ప్రమాదవశాత్తు ఆమె మరణించడం బాధాకరమని సిఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాయన్న మృదుస్వభావి అని, రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి ఉండేవారన్నారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో కలపాలని సాయన్న కోరిక అని ఆయన తెలిపారు. దురదృష్టవశాత్తు అది నెరవేరే సమయానికి ఆయన మన మధ్య లేరన్నారు. లాస్య బతికి ఉన్నా ఆయన సంతోషించి ఉండేవారని, కీలకమైన సమయంలో వారు మన మధ్య లేకపోవడం బాధాకరమని సిఎం రేవంత్ పేర్కొన్నారు. వారు మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వారి ఆశయాలను, ఆయన చేయాలనుకున్న పనులను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నానని సిఎం- రేవంత్ రెడ్డి తెలిపారు.

### బిఆర్ఎస్ సంతాపం

శాసనసభలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల బిఆర్ఎస్ సంతాపం తెలిపింది. సాయన్న మరణం నుంచి అప్పుడప్పుడే కోలుకుంటున్న ఆ కుటుంబం మరోసారి విషాదకరమైన వార్త వినాల్సి వచ్చిందని ఎమ్మెల్యే, కెటిఆర్ పేరొన్నారు. సాయన్న కుమార్తె లాస్య నందిత కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం అత్యంత ఆవేదన కలిగించిందని, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కెటిఆర్ హామీ ఇచ్చారు.

### లాస్య నందిత మృతికి బిజెపి సంతాపం

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల బిజెపి తరపున శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంతాపం తెలిపారు. అంతకుముందు సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని ఆయన ఆమోదించారు. లాస్య నందిత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. అతి పిన్న వయసులోనే ఎమ్మెల్యే అయ్యారని, లాస్య నందితకు ఎంతో భవిష్యత్ ఉంటుందని భావించామని, దురదృష్టవశాత్తు ఆ భగవంతుడు మన మధ్య నుంచి తీసుకెళ్లారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం: సిపిఐ ఎమ్మెల్యే

లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లాస్య నందిత మృతికి సంతాపం తెలుపుతున్నామని ఆయన తెలిపారు. ఓఆర్ఆర్పై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తనయుడు కూడా రోడ్డు ప్రమాదంలోనే చనిపోయారని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

### సిఎం రేవంత్ తీర్మానాన్ని బలపరిచిన సభ్యులు

అనంతరం శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కెటిఆర్, తలసాని శ్రీనివాస యాదవ్, సునీతా లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్, రాజశేఖర్ రెడ్డి, కెపి వివేకానంద్ గౌడ్, కూనంనేని సాంబశివరావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, శ్రీ గణేశ్.. లాస్య నందిత మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ సిఎం రేవంత్ తీర్మానాన్ని బలపరిచారు. అనంతరం సభను రేపటికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

### ఏ పార్టీ కండువా కప్పుకోకుండా వచ్చిన ఆ నలుగురు

ఇక బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలలో నలుగురు ఎమ్మెల్యేలు మంగళవారం సభకు హాజరయ్యారు. వారంతా అసెంబ్లీలో వెనుక సీట్లలో కూర్చుండి పోయారు. ఆ ఎమ్మెల్యేల్లో పోచారం, కడియం శ్రీహరి, గూడెం మహిపాల్ రెడ్డి, కాలే యాదయ్యలు ఉన్నారు. ఏ పార్టీ కండువా కప్పుకోకుండా వచ్చి సదరు ఎమ్మెల్యేలు వెనుక వరుసలో